తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శనివారం 28 సెప్టెంబర్ 2024 | పేజీలు-20

## రేషన్ కార్డు లేకున్నా పేదలకు ఇందిరమ్మ ఇల్లు

**-రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**ఉప్పల్ 27(ప్రజా జ్యోతి ప్రతినిధి) :** రేషన్ కార్డు లేకున్నా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తా మని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు కొత్తగా ఏర్పాటు చేయనున్న ఇందిరమ్మ కమిటీలు అలాంటి అర్హులను గుర్తిస్తాయని తెలిపారు. దసరా నాటికి ఆ కమిటీలను అందుబాటు లోకి తీసుకొస్తామని అన్నారు. గ్రామస్థాయి కమిటీలో సర్పంచ్పర్సన్ ఇన్ చార్జి, గ్రామ కార్యదర్శి, ముగ్గురు సేవా కార్యకర్తలు ఉంటారని తెలిపారు. అవసరమైతే ఇండ్ల సంఖ్య పెంచుతామని మంత్రి స్పష్టం చేశారు.



# దసరాలోపు రైతులందరికీ రుణమాఫీ చేయాలి

**-రుణమాఫీ విషయంలో ప్రభుత్వానికి డెడ్ లైన్**

**-లేదంటే రైతులందరితో కలిసి సచివాలయం ముట్టడిస్తాం**

**-ఎనుముల రేవంత్ రెడ్డి కాదు ఎగవేతల రేవంత్ రెడ్డి**

**-మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు**

- మిగతా2లో

**ప్రతినిధి ప్రజాజ్యోతి:** దసరా పండుగ లోపు అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వానికి డెడ్‌లైన్ ఇచ్చారు.శుక్రవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో రైతులు నిర్వహించిన ధర్నాలో పాల్గొన్నారు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి హామీలు అమలు చేయకుండా మోసం చేస్తున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మండిపడ్డారు. ఆయన ఎగవేతల రేవంత్ రెడ్డిగా మారిపోయారని అన్నారు.బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని చెప్పారు. దసరా లోపు పూర్తిగా రుణమాఫీ చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా రైతులతో కలిసి సచివాలయాన్ని ముట్టడిస్తామని ప్రభుత్వానికి డెడ్ లైన్ విధించారు.

# నిర్దేశించిన లక్ష్యం మేరకు ధాన్యాన్ని సేకరించాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




**ప్రతినిది ప్రజాజ్యోతి సెప్టెంబర్27:** ఖరీఫ్ వానాకాలం -2024 కు గాను నిర్దేశించిన లక్ష్యం మేరకు కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని సేకరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ లోని విసి హాల్ లో వరి కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లపై ఆమె సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఖరీఫ్ వానాకాలం సీజన్ కుగాను జిల్లాలో వరి సాగు అంచనా, దిగుబడి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.జిల్లాలో ఎన్ని వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్దం చేశారని అడిగారు. ఈసారి సన్నరకం వరి ధాన్యానికి ప్రభుత్వం అదనంగా రూ.500 బోనస్ పెంచిందని ఆమె తెలిపారు. ఈసారి బోనస్ వస్తుండటంతో కొనుగోళ్లు పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ఎంతో పారదర్శకంగా, నిబంధనల ప్రకారం సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సి ఉంటుందని ఆమె సూచించారు. కాగా జిల్లాలో ఈ వానాకాలం సీజన్ కి 3.52 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా ఉండవచ్చని వ్యవసాయ అధికారులు అంచనా వేసినట్లు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ కలెక్టర్ కు తెలిపారు. అక్టోబర్ మొదటి వారంలోనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుందని,ఐకెపి, సింగిల్ విండో,మెప్మా ద్వారా జిల్లాలో దాదాపు 100 వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలను అనుకూలమైన ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని, ధాన్యం సేకరణకు అవసరమైన తేమ శాతం కొలిచే యంత్రాలు,టార్పాలిన్లు,ఎలక్ట్రానిక్ కాంటాలు, గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచుకోవాలని,

- మిగతా2లో

# దసరాలోపు రైతులందరికీ రుణమాఫీ చేయాలి

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుల విలువ తగ్గించారన్నారు.రైతులకు రుణమాఫీ జరిగేదాకా విడిచి పెట్టానన్నారు.నంగునూరు మండలం లో 11,000వేల మంది రైతులు అప్పు తెచ్చుకుంటే 5000 వేల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతులు ఏ విధంగా ఉండే కాంగ్రెస్ పాలనలో రైతుల పరిస్థితి ఎలా ఉంది అనేది అందరికీ అర్థమైందన్నారు. రైతులను ఎరువు బస్తాల కోసం లైన్లో నిలబెట్టింది కాంగ్రెస్. కేసీఆర్ ప్రతి ఊరికి ఎరువులను లారీల్లో పంపి అందించారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత 24 గంటల కరెంట్ ఇచ్చారు. ట్రాన్స్‌ఫార్మర్లు కాలకుండా కడుపునిండా రైతులకు కరెంటు ఇచ్చారు అన్నారు.కరోనా వచ్చినప్పుడు కూడా రైతులకు రైతు బంధు వేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు.పంద్రాగస్టు వరకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పారు. మొదలు రూ.49 వేల కోట్లు మాఫీ చేస్తామన్నారు. తర్వాత రూ.31 వేల కోట్లు అన్నారు. రూ.17 వేల కోట్లు మాత్రమే చేశారు.అన్నారు రైతులను అప్పుల పాలు చేస్తున్నడు రేవంత్ రెడ్డి అని . పంట పెట్టుబడి కోసం రైతులు అప్పులు చేసే పరిస్థితి ఏర్పడింది.అన్నారు కాంగ్రెస్ పాలనలో దొంగ రాత్రి కరెంట్ వచ్చేది. మళ్లీ కాలిపోయే మోటార్లు, పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు కనిపిస్తున్నాయి అన్నారు.కాళేశ్వరం కూలిపోయిందని రేవంత్ అబద్ధాలు చెబుతున్నారని.. ప్రాజెక్టులోని వంద భాగాల్లో ఒక్క భాగానికి సంబంధించి రెండు పిల్లర్లు కూలితే కాళేశ్వరమే కూలిపోయినట్లు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేసీఆర్



వచ్చి కాళే శ్వరం ప్రాజెక్ట్ కట్టినంక రైతులకు రెండు పంటలు పండుతున్నాయి. అన్నారు కాంగ్రెస్ ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి ఏదో మీటింగ్‌లో అంటున్నారు కేసీఆర్ ఉన్నప్పుడు 24 గంటలు కరెంటు ఎట్లా వచ్చింది ఇప్పుడు ఎందుకు వస్తలేదని కరెంట్ అధికారులను ఆమె అడిగారని ఎమ్మెల్యే హరీశ్‌రావు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్, బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణశర్మ, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అనుగొని లింగం గౌడ్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎడ్ల సోమిరెడ్డి, దువ్వల మల్లయ్య , సురేందర్, రాగుల సారయ్య, పిఏసిఎస్ చైర్మన్ కోల రమేష్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు

## మద్దూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మహిళ చట్టాలపై అవగాహన

నారాయణపేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు మద్దూర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు బాల్య వివాహాలు,ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా హరాస్మెంట్, పోక్సో యాక్ట్, సైబర్ క్రైమ్స్, గృహ హింస, షీ టీమ్స్, భరోసా సెంటర్, బాల్య వివాహాలు మరియు తదితర అంశాలపై విద్యార్థుల కు అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు చేనయ్య, బాలరాజు మాట్లాడుతూ... ముఖ్యంగా మహిళలపై చిన్నపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలనే ఉద్దేశంతోనే ఈ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.యుక్తవయసులో ఉన్న తమ పిల్లల దైనందిన కార్యకలాపాలను తల్లిదండ్రులు ఎల్లప్పుడూ గమనిస్తూ ఉండాలని,బాల్యవివాహాలను ప్రోత్సహించరాదని అలాంటివారు ఎవరైనా ఉంటే షి టీమ్,సంబంధిత పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొనబడతాయని తెలిపారు.విద్యార్థులు ముఖ్యంగా సామాజిక మధ్యమాలైనా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటి వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.సైబర్ నేరాల బారిన పడకుండా అందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరానికి గురైతే 1930 కి సమాచారం ఇవ్వాలని సూచించారు.నారాయణపేట జిల్లా పరిధిలో మహిళల, విద్యార్థుల రక్షణ మరియు భద్రత కొరకు షీ టీమ్స్ పనిచేస్తున్నాయని




ఏలాంటి ఆపద సమయం లోనైనా షీ టీమ్ నంబర్ 8712670398 కి పిర్యాదు చేయవచ్చు అని తెలిపారు.మంచిగా చదువుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకునేలా జాగ్రత్తలు పాటించాలని కోరారు. పోలీసు శాఖ తరపునే కాకుండా ఇతర శాఖల ఆధ్వర్యంలో కూడా ఇకపై నిత్యం ఇలాంటి అవగాహనా సదస్సులు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని అన్నారు. ఆపదలో ఉన్నవారు టోల్ ఫ్రీ నంబర్స్ 1930,108,100,112 లకు ఫోన్ చేసి పోలీసు మరియు ఇతర శాఖల యంత్రాంగం యొక్క సేవలు పొందాలని కోరారు.ప్రతి ఒక్కరూ కూడా మహిళలపై,చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను నిరోధించేందుకు బాధ్యతగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో లెక్చరర్స్,షి టీమ్ పోలీసులు బాలరాజు,చెన్నయ్య, విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

# మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు ఘన సన్మానం

**-పేద విద్యార్థుల్లో వెలుగులు నింపిన ఐపీఎస్**
**-మాజీ జెడ్పిటిసి ప్రమోదిని రెడ్డి రెడ్డి**
**-బిఆర్ఎస్ నాయకుడు విఠల్ రెడ్డి**

తాండూర్ సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి :

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నివాసంలో ఘన స్వాగతం లభించింది. శుక్రవారం రోజు తాండూరులో జరిగిన గ్లోబల్ యువతరం ఫౌండేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను వికారాబాద్ జెడ్పిటిసి ప్రమోదిని రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు విఠల్ రెడ్డి, రాష్ట్ర మీడియా ప్రతినిధి శ్రీశైల్ రెడ్డి లు పూల బొక్కేను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గతంలో ప్రభుత్వ ఉద్యోగి( ఐపీఎస్) హోదాలో ఉండి ఎంతోమంది పేద విద్యార్థులను ఉన్నత



స్థాయికి ఎదిగేటట్లుమార్గదర్శకుడుగా పని చేశారని చెప్పారు.ఇట్టి కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## నిర్దేశించిన లక్ష్యం మేరకు ధాన్యాన్ని సేకరించాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

-మొదటిపేజీ తరువాయి

ఇంకా అవసరమైన వాటి కోసం ఇండెంట్లు పెట్టి తెప్పించుకోవాలని ఆమె సూచించారు. అయితే కాంటాలు,టార్పాలిన్ల కు సంబంధించి మార్కెటింగ్ శాఖ అధికారులు ఇచ్చిన నివేదికలు తప్పుగా ఉన్నాయని, వాటిని వెంటనే సరిచేసి పూర్తిస్థాయి నివేదికలు ఇవ్వాలని డిఎంఓ ను కలెక్టర్ ఆదేశించారు. దాదాపు 100 కొనుగోలు కేంద్రాలకు 3 వేల టార్పాలిన్లు అవసరం అవుతాయని ఆమె చెప్పారు. కేంద్రాలలో సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేసే సమయంలో నిర్వాకులు జాగ్రత్తగా ఉండాలని,సన్న రకం కు బదులు దొడ్డు రకం కొనుగోలు చేసినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.అవసరమైతే వరి కొనుగోలు కేంద్రాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తే బాగుంటుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. జిల్లాలో ప్రధానంగా ఐదు రకాల సన్న రకం వడ్ల సాగు ఉందని, అందులో మరీ ముఖ్యంగా బి.పి.టి, ఆర్.ఎన్.ఆర్ సన్న రకం ధాన్యమే అధికంగా కేంద్రాలకు వస్తాయని అధికారులు కలెక్టర్ కు తెలిపారు.సమీక్షలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ దేవదాసు,జిల్లా సివిల్ సప్లై అధికారి సుదర్శన్, ఆర్టీవో మేఘా గాంధీ,డి ఎం ఓ బాలమణి,అడిషనల్ డిఆర్డిఓ అంజయ్య,సింగిల్ విండో అధికారులు పాల్గొన్నారు.

## చేర్బి గాగ్గిల్లాపూర్ లో డ్రాగునిటీ, రోడ్ల పనులు ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం

**- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి**



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి ) :

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ చేర్బి గాగ్గిల్లాపూర్ రాజీవగాంధీ నగర్లో డ్రాగునిటీ, రోడ్ల, ప్రభుత్వ కళాశాలలో శౌచాలయం (బాత్రూం ల )మరమత్తు , 15 లక్షల రూపాయలతో పనులు ప్రారంభించిన, లికుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి . గత కొన్ని సంవత్సరాల నుండి చేర్బి గాగ్గిల్లాపూర్ రాజీవగాంధీ నగర్ బస్తీ వాసులు డ్రాగునీరు, సక్రమంగా రోడ్లు, ప్రభుత్వ కళాశాలలో శౌచాలయం (బాత్రూంలు ) లేక ఇబ్బందులు ఎదురుకుంటున్న కాలానివాసు దుండిగల్ మైనారిటి సెల్ అధ్యక్షులు ఎండ్ నయీమ్ పాషా,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ హన్మంత్ రెడ్డి బస్తీ వాసుల సమస్యలు చెప్పడంతో, ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా 15లక్షల రూపాయల తో నిధులు మంజూరు చేపించడం జరిగింది. అనంతరం తాను మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లపుడు ప్రజల పక్షాన పనిచేస్తుంది అని తెలిపారు. చేర్బి గాగ్గిల్లాపూర్ రాజీవగాంధీ నగర్ లో ఎదురుకుంటుంన పలు సమస్యలు దుండిగల్ మైనారిటి సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నయీమ్ తనతో చెప్పడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బి-బ్లాక్ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, దుండిగల్ మున్సిపల్ అధ్యక్షులు యం. నవీన్ రెడ్డి, చేర్బి గాగ్గిల్లాపూర్ సీనియర్ నాయకులు వై. శ్రీకర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, పద్మారావు, విజయ్, సంజీవరెడ్డి, మైనారిటీ నాయకులు. సమీర్ కాన్, ప్రభాకర్, రాజీవగాంధీ నగర్ సీనేయర్ నాయకులు సైయాద్ అబ్దుల్ రహేమాన్(బాబు), అబ్దుల్ రాఫ్, మహమ్మద్ పాషా(లాలు), సైయాద్ యూసఫ్ యుదీన్, దుండిగల్ మహిళా జనరల్ సెక్రెటరీ ఇర్పానా సుల్తానా, నాగమణి మరియు తదితరులు పాల్గొన్నారు

# సమస్య ను పరిష్కరించిన 14 వ వార్డు కౌన్సలర్



**పరిగి, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):**

పరిగి పట్టణంలో గత కొన్ని రోజుల క్రితం ఏకాదాటిగా కురిసిన వర్షాలకు 14 వ వార్డు లోని ఖాన్ కాలనీలో కాలువలు పై ఉన్న కాంక్రీట్ బెడ్ వర్షానికి దెబ్బతినడంతో కాలువలలో ఉన్న నీరు పక్కల ఉన్న జలీల్ ఇంటి పూనాదులలో చేరుతున్నాయని ఇంటి యజమాని 14వ వార్డ్ కౌన్సలర్ మీరు తాహెర్ అలి కి తెలిపారు. శుక్రవారం మున్సిపల్ సిబ్బంది సహాయంతో మీర్ తాహెర్ అలి దెబ్బతిన్న కాలువ బెడ్ ను మరమ్మత్తు చేయించారు. కాలవలోని నీరు పక్కన ఉన్న ఇంటిలో పునాదులలో చేరకుండా మరమత్తు చేయించారు. ఈ సందర్భంగా మీర్ తాహేర్ అలి మాట్లాడుతూ వార్డులో ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి వచ్చిన వెంటనే దానిని పరిష్కరించడానికి అన్ని విధాల సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జలిల్ భాయ్, అజ్జు పాల్గొన్నారు.

## గృహనిర్మాణమ్ పట్టణ వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులుగా ఎం పి చామల కిరణ్ కుమార్ రెడ్డి

**ఉప్పల్ 27 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**



గృహ నిర్మాణం,పట్టణ వ్యవహారాల స్థాయి సంఘం ( స్టాండింగ్ కమిటీ) సభ్యులు గా ఎంపీ చామల నియామకం. రాజ్య సభ నుండి 10 మంది ఎంపీలు, లోక్ సభ నుండి 21 మంది ఎంపిలతో కూడిన కమిటీని గురువారం రాత్రి పార్లమెంటరీ బులిటెన్ లో ప్రకటించారు. ఈ కమిటీకి ఆంధ్రప్రదేశ్ లోని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి చైర్మన్ గా వ్యవహారిస్తారు.తెలంగాణ రాష్ట్రం నుండి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కమిటీ సభ్యులు గా ఉంటారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం, గృహ నిర్మాణం మరియు పట్టణ వ్యవహారాల కేంద్ర మంత్రిత్వ శాఖ అమలు, పని తీరు వ్యవహారాలకు ప్రతినిధిగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఉంటారు.

# నౌకదళం రాడర్ స్టేషన్ తో పెను ప్రమాదం

**-సేవ్ నేచర్ సేవ్ దామగుండం నినాదాలతో తాండూర్ లో ర్యాలి**

**-భారీగా తరలివచ్చిన ప్రజా సంఘాల నాయకులు**




**తాండూర్ సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి:-**

సేవ్ దామగుండం సేవ్ నేచర్ నినాదాలతో తాండూరు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ కు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్బంగా బీసీ సంఘం జాతీయ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్, పర్యాద రామకృష్ణ, సిపిఎం ప్రజాసంఘాల నాయకులు శ్రీనివాస్ లు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా ప్రాంతంలో స్వచ్ఛమైన ప్రాణవాయువును అందించే ఆక్సిజన్ సిలిండర్ గా ఉన్న పూడూరు మండలంలోని దామగుండం రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోని 2వేల 900 వందల ఎకరాల భూమిలో కేంద్రం నేవీ రాడార్ స్టేషన్ ను నిర్మించే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు ఇవ్వడం నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ఈ ప్రాజెక్టు ఏర్పాటుతో 2వేల 900 ఎకరాల్లో ఉన్న దాదాపు 12 లక్షల చెట్లను తొలగించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే ఆ ప్రాంతంలో ఎంతోమంది పూజించే 500 సంవత్సరాల నాటి పురాతన రామలింగేశ్వర ఆలయం కూడ ఉందన్నారు. అంతే గాకుండ చుట్టుపక్కల గల 20 గ్రామాలలో ఉంటున్న ప్రజలు వారి పశువులను మెపుకోవడానికి ఇబ్బందులు తప్పని హెచ్చరించారు. విలువైన ఔషధ మొక్కలతో ఎంతోమంది ఉపాధి పొందుతున్నారన్నారు. ఇట్టి అడవి అంతరించి పోతె తర్వాతి తరానికి స్వచ్ఛమైన గాలి కూడా అందకపోగా కాలుష్యం కోరల్లో మునిగిపోక తప్పదు అన్నారు. రాడర్ కేంద్రం నుంచి వచ్చే శబ్ద కాలుష్యంతో చుట్టుపక్కల 100 కిలోమీటర్ల వరకు రేడియేషన్ ప్రభావం ఉంటుందని నిపుణులు సైతం అంచనా వేస్తున్నారన్నారు. రేడియేషన్ ప్రభావం వల్ల ఈ ప్రాంతంలో పక్షులు జంతువులు పంట పొలాలే కాకుండా మనుషులకు కూడా హాని జరిగే ప్రమాదం ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతిని నాశనం చేసే నేవీ రాడార్ స్టేషన్ ను వేరే ప్రాంతానికి మార్చి ధమగుండం అడవిని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ రాష్ట్ర నాయకులు సయ్యద్ శుకుర్, జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్,సీఐటీయూ జిల్లా నాయకులు శ్రీనివాస్, బుగ్గప్ప, టిఆర్ఎస్వి నాయకులు దత్తాత్రేయ, యాలాల మండల అధ్యక్షులు లక్ష్మణ్ చారి, బీసీ యువ నాయకులు పరమేశ్, టైలర్ రమేష్, జంటుపల్లి వెంకట్, రాము ముదిరాజ్,ఎస్ఎఫ్ఐ నాయకులు వెంకటేష్, బసంత్, బస్వరాజు, శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం

**- బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అనంత్ రెడ్డి**

**- బిజెపి ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు**

**- కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బిజెపి నాయకులు**



**చేవెళ్ల సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి):**

స్వాతంత్ర సమరయోధులు తెలంగాణ సాధనకు అహర్నిశలు కష్టపడ్డా కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయమని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అత్తెలి అనంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన జయంతి సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పులమాలవేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనంత్ రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ తొలి దశ ఉద్యమంలో తన మంత్రి పదవిని సైతం త్యాగం చేసిన త్యాగధనుడు కొండా లక్ష్మణ్ బాపూజీ. స్వాతంత్ర్యోద్యమంలో, నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నాడని గుర్తు చేశారు.తొలి మలి దశ తెలంగాణ రాష్ట్ర పోరాటంలో కొండా లక్ష్మణ్ బాపూజీ ముఖ్యపాత్ర పోషించారని అన్నారు. ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్, మంత్రిగా వివిధ హొదాలలో బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమానికి పరితపించారని గుర్తు చేశారు. ఆయన జీవితం యువతకు ఆదర్శమని, ఆయన పోరాటాన్ని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు అడెట్ల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్, శర్వలింగం బిజెపి నాయకులు కుంచం శ్రీనివాస్, జయ శంకర్, మధుసూదన్ రెడ్డి, శంకరా చారి, చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణ, ప్రకాష్ గణేష్,హర్షిత్, ప్రకాష్, భార్గవ్ రెడ్డి, జై సింహ, రఘునాథ్ రెడ్డి నవీన్, ఉపేందర్, త్రినేత్ర ,శ్రీతం, చంద్రం, జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైని సన్మానించిన బిజెపి నాయకులు

**చేవెళ్ల సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి):**



చేవెళ్ల పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చిన ఎస్సై సంతోష్ రెడ్డిని స్థానిక బిజెపి నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎస్సై సంతోష్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీనివాస్, శర్వ లింగం, మధుసూదన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, బండారి శేఖర్,జై సింహా, తదితరులు పాల్గొన్నారు.

# దేశ సేవకు అంకితమైన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ



-ఘట్కేసర్ మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్

-ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

ఘట్కేసర్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి) :

దేశ సేవకు అంకితమైన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ కోసం సర్వస్వం ధారపోసిన త్యాగశీలి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి





ఉత్సవాలు శుక్రవారం ఘట్కేసర్ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు తరాల ఉద్యమాలకు సాక్షి బాపూజీ, స్వాతంత్ర్య పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ కోసం ఇలా మూడు దశల ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ, వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి, కౌన్సిలర్ లు బండారి ఆంజనేయులు, కొమ్మిడి అనురాధ, బర్ల శశికళ, కో-ఆప్షన్ సభ్యులు శౌకత్, మున్సిపల్ మేనేజర్ వెంకట్ రెడ్డి, నాయకులు గోపాల్ రెడ్డి, సిరాజ్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేద్దాం

- పాల్గొన్న మేయర్ అమర్ సింగ్.



మేడిపల్లి (ప్రజాజ్యోతి)

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర సమరయోధుడు,అలాగే మన తెలంగాణ ఉద్యమకారుడు ఆయన పోరాట పటిమ మనందరికి దిక్సూచి అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ త్రిలేశ్వర్ రావు, కార్పొరేటర్లు,కో ఆప్షన్ సభ్యులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు,మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు మరణము ఉండదు ఉద్యమాల కొండ లక్ష్మణ్ బాపూజీ

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి)

ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ జగదీర్ గుట్టలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కొండ లక్ష్మణ్ బాబుజి జయంతిపూల మాలలు వేసి నివాళులర్పించారు కాంగ్రెస్ నాయకులు ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతానికి దాస్య విముక్తి కల్పించిన నాయకులలో కొండ లక్ష్మణ్ బాపూజీ ఒకరు స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ రెసిడెన్సి పైజాతీయ జెండా ఎగురవేసి సంచలం సృష్టించారు మరియు నిజాం సంస్థానంలో భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి,చాకిరి విముక్తి కోసం కొనసాగిన సంగ్రామంలో జనానికి అండగా నిలిచారు వారిచ్చిన జై తెలంగాణ నినాదం ప్రజలను జాగృతం చేసింది రెండు దఫాలుగా మంత్రిగా ఉప స్పీకర్గా సేవలుఅందించారు ములికి ఉద్యమం నుండి మొన్నటి తెలంగాణ ఉద్యమముల ను ముందు ఉండినడిపించారు కార్మికులను చేనేత వృత్తుల దారులను ఉద్యమం నడిపించి సహకార సంఘాలను స్థాపించారు బీసీలను సమీకరించి రాజ్యాధికారంలో బీసీలకు వాటకావాలని పిలుపునిచ్చారు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి కొండ





లక్ష్మణ్ బాపూజీ గారి పేరు మీద హ్యాండ్లూమ్ టెక్స్టైల్ యూనివర్సిటీని పేరు పెట్టడం ఉద్యమకారులను గుర్తించినారు ఉద్యమకారులకు మరణము ఉండదని నిరూపించారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కార్యనిర్వాక అధ్యక్షులు ఏం జనార్ధన్ నేతరాజ్ కమల్ దత్తాత్రేయ నేత మురళి టి రాము నగేష్ నేత డి వెంకటేష్ నేత రాము నేత రాజేష్ నేత పద్మశాలి సంఘం కమిటీ సభ్యులు పాల్గొని జయంతిని ఘనంగా నిర్వహించారు

# ఎఫ్ డబల్యూ జ్ జాతీయ

-సమావేశాలకు తరలివెళ్ళిన తెలంగాణ జర్నలిస్టు ప్రతినిధులు





కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి )

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మథుర(బృందావన్)లో రేపటి నుంచి మూడు రోజులు జరుగనున్న ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఎఫ్ డబల్యూ జ్ ) జాతీయ కౌన్సిల్ సమావేశాలకు తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రతినిధులు శుక్రవారం బయలుదేరి వెళ్లారు. ఎఫ్ డబల్యూ జ్ అనుబంధ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీ డబల్యూ జ్ ఎఫ్) ఆధ్వర్యంలో వివిధ జిల్లాల నుంచి సుమారు 70 మంది జర్నలిస్టులు వెళుతున్నారు. జాతీయ సమావేశాలకు వెళుతున్న ప్రతినిధులలో ఐ ఎఫ్ డబల్యూ జ్ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, టీ డబల్యూ జ్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు బండి విజయకుమార్, వల్లాల జగన్, కార్యదర్శులు కర్రా అనిల్ రెడ్డి, కొలుపుల వివేకానంద, నేషనల్ కౌన్సిల్ సభ్యులు రమాదేవి, యూసుఫ్, మధుసూదన్, భాస్కర్, మోయిజ్, దయాకర్ తదితరులతో పాటు వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు ఉన్నారు.

# పీర్జాదిగూడలో మంగళగౌరీ షాపింగ్ మాల్ ను ప్రారంబించిన సినీతార కృతిశెట్టి

మేడిపల్లి(ప్రజా జ్యోతి) :

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలో నెలకొల్పిన మంగళగౌరి షాపింగ్ మాల్ ను శుక్రవారం ప్రముఖ సినీతార కృతిశెట్టి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్బంగా కృతిశెట్టి మాట్లాడుతూ అద్భుతమైన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం నాకెంతో ఆనందంగా ఉందని,ఇంత అందమైన,అన్ని రకాల బ్రాండ్లు అందుబాటులో ఉండే అత్యంత సౌకర్యవంతమైన షోరూమ్ ను పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిదిలో నెలకొల్పినందుకు నిర్వాహకులను అభినందించారు.అదేవిధంగా మంగళగౌరి షాపింగ్ మాల్ వారి ప్రారంభోత్సవ, దసరా-దీపావళి ప్రత్యేక ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాలని వినియోగదారులను కోరారు. అనంతరం డైరెక్టర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ వెడ్డింగ్ కలెక్షన్స్ పోటీ ధరలకు నాణ్యమైన వస్త్రశ్రేణిని అందజేయడం తమ లక్ష్యమని,షోరూమ్ లో అన్ని తరాల కుటుంబసభ్యుల అభిరుచులకు సరిపడే 4 లక్షల వెరైటీలు అందుబాటులో ఉన్నాయని ముఖ్యంగా వివాహాది శుభకార్యాలకు,



ప్రత్యేకమైన వేడుకలకు మంగళగౌరి అడ్డాగా నిలుస్తుందని తెలిపారు.శారీ కలెక్షన్స్ లో అనేక రకాల పట్టుచీరలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.మంగళగౌరి షాపింగ్ మాలికి విచ్చేసి అద్భుతమైన ఆఫర్లతో పాటు సరసమైన ధరలకు ఈ ఆఫర్ అన్ని రకాల వస్త్రాలపై అందుబాటులో ఉంటాయని తెలిపారు.

# మనందరికీ మార్గదర్శకులు శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజి

**– వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి**



**వనపర్తి టౌన్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):**

నిరంకుశ నిజాం వ్యతిరేక, తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ మనందరికీ, ముఖ్యంగా నేటి యువతరానికి మార్గదర్శకులని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన జయంతి సందర్భంగా బాపూజీ తెలంగాణ రాష్ట్ర సాధనలో చేసిన ఏనలేని కృషిని, పోరాటపటిమను స్మరించుకుంటూ ఒక ప్రకటనలో తెలిపారు. నిఖార్సయిన తెలంగాణ వాదిఅయినా బాపూజీ. తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషిస్తూనే రాష్ట్ర చేనేత సహకార రంగానికి కూడా కృషి చేసిన గొప్ప రాజకీయవేత్త శ్రీ కొండా లక్ష్మణ్ బాబూజీ అని ఆయన జ్ఞాపకం చేశారు.

# యువతరానికి మార్గదర్శకాలు కొండ లక్ష్మణ్ బాపూజి ఆశయాలు

**– బీఆర్ఎస్ యువజన నాయకులు వజ్రాల రమేష్**

**వనపర్తి టౌన్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):**



కొండా లక్ష్మణ్ బాపూజీ మనందరికీ, ముఖ్యంగా నేటి యువతరానికి మార్గదర్శ అని బీఆర్ఎస్ యువజన నాయకులు వజ్రాల రమేష్ అన్నారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నివాసంలో శుక్రవారం ఆయన జయంతి సందర్భంగా బాపూజీ తెలంగాణ రాష్ట్ర సాధనలో చేసిన ఏనలేని కృషిని, పోరాటపటిమను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో శంకర్, సిరిగిరి మన్యం తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర ఉద్యమ నేత తెలంగాణ ఉద్యమాన్నికి ఆదిగురువు కొండా లక్ష్మణ్ బాపూజీ

**– బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో ఘనంగా నివాళులు**

**వనపర్తి టౌన్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ ఉద్యమాన్నికి పునాది ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని భారస జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ అన్నారు. వనపర్తి పట్టణ కేంద్రంలోని మాజీ మంత్రి నివాసంలో శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ 109వజయంతి సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ ఘనంగా నివాళులు అర్పించామని వారు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ.. తెలంగాణ లక్ష్యంగా ఆయన ఉద్యమాలు నిర్మించారని తెలంగాణ వచ్చేదాకా నేను పదవులు చేపట్టనని మంత్రి పదవి త్యాగం చేసిన ధన్యజీవి కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. తెలంగాణ సామాజిక వర్గంలో సమిష్టి ఉద్యమాల ద్వారా ప్రజా సంక్షేమం కోసం కృషి చేశారని పేర్కొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు సాధించడానికి మనమంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో అధ్యక్షులు పి.రమేష్ గౌడ్, మార్కు ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, నందిమల్ల అశోక్, గంధం



పరంజ్యోతి, జాత్రు నాయక్, కౌన్సిలర్స్ నాగన్న యాదవ్, కంచె రవి, గులాం ఖాదర్ ఖాన్, నీల స్వామి, ప్రేమ్ నాథ్ రెడ్డి, ఎం.డి.గౌస్, మహేశ్వర్ రెడ్డి, జో హెబ్ హుస్సేన్, చిట్యాల రాము, సిరిగిరీ మన్నెం, పాషా, అరీఫ్, యుగంధర్ రెడ్డి, సిరివాటి శంకర్ మాజీ మార్కెట్ డైరెక్టర్ శ్రీను, మహేష్ చారి, తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రాంతాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుంది






**– వనపర్తి పర్యాటక ప్రాంతాలపై ప్రచారం చేయాల్సిన అవసరం ఉంది**

**– అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్**

**వనపర్తి, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):**

వనపర్తి జిల్లాలోని విశేషమైన, పర్యాటక ప్రాంతాల గురించి ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ అన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పర్యాటక అధికారి ఆధ్వర్యంలో వనపర్తి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పర్యాటక దినోత్సవం ప్రాధాన్యత పై విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలు నిర్వహించగా మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు అదనపు కలక్టర్ ప్రశంసా పత్రంతో పాటు బహుమతులు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వనపర్తి జిల్లాలో శ్రీరంగాపూర్, పామాపురం, చంద్రగడ్, పానగల్ కోట, ఖిల్లా ఘనపూర్ కోటలు ఉన్నాయని, అప్పుడప్పుడు వాటిని సందర్శించి ఆహ్లాదం, ఆరోగ్యాన్ని పొందవచ్చు అన్నారు. సోషల్ మీడియా ద్వారా, స్నేహితులకు చెప్పడం ద్వారా ఒక ప్రాంతం ప్రాచుర్యం పొందుతుందన్నారు. అదేవిధంగా జిల్లాలో పారిశుధ్యం పై ప్రతి ఒక్కరూ దృష్టి పెట్టాలని, తమ ఇంటి ఆవరణ, పరిసరాల్లో చెత్త వేయకుండా చెత్త బుట్టలోనే చెత్త వేసే విధంగా చూడాలని విద్యార్థులను సూచించారు. పరిసరాల పరిశుభ్రత పర్యాటక రంగంతో ముడిపడి ఉంటుందని అన్నారు. ప్రాంతం పరిశుభ్రంగా ఉన్నప్పుడే పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందన్నారు. జిల్లా టూరిజం, జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారం, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సుధీర్ రెడ్డి, కస్తూరిబా విద్యాలయ ఎస్. ఒ లోహిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమం చేపట్టిన ఎన్టీఆర్ అభిమానులు

**వనపర్తి జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్27(ప్రజా జ్యోతి):**

వనపర్తి జిల్లా కేంద్రంలోని జూనియర్ ఎన్టీఆర్ పట్టణ అసోసియేషన్ ఆధ్వర్యంలో ( దేవర ) మొదటి రోజు సందర్భంగా శ్రీనివాస్ థియేటర్లో అభిమానులు కేకులు కట్ చేసి అభిమానం చూపించారు. అలాగే జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు పట్టణంలోని పలు వీధుల్లో ప్లెక్సీలు వేసి అభిమానం చాటుకున్నారు.అంతే కాకుండా సినిమా చూడడానికి వచ్చినటువంటి ప్రేక్షకులకు మంచినీటి సౌకర్యం కల్పిస్తూ వారికి భోజన కార్యక్రమం కూడా నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపట్టారు.



# పారిశుధ్య కార్మికులందరూ జీవన జ్యోతి, సురక్ష యోజన భీమా పాలసీలు చేయించుకోవాలి






– మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యాంపులో 162 మంది పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు, భీమా

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి టౌన్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):**
జిల్లాలోని పారిశుధ్య కార్మికులు అందరూ జీవన జ్యోతి, సురక్ష యోజన భీమా పాలసీలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసి మున్సిపాలిటీలో పనిచేస్తున్న 162 మంది పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి, భీమా చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పారిశుధ్య కార్మికులు అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి రిపోర్టులు వచ్చాక అవసరమైన వైద్య సేవలు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు అందరూ వైద్యపరీక్షలు చేయించుకొని భీమా పాలసీ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సంవత్సరానికి కేవలం 350 రూపాయలు కట్టడం వల్ల కార్మికునికి ఒక భీమా భరోసా కల్పించినట్లు అవుతుందన్నారు. ఏదైనా అకస్మాత్తుగా ప్రమాదం జరిగితే కార్మికుని కుటుంబం భీమా వల్ల లబ్ధి పొందవచ్చునని అన్నారు. అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ.. పారిశుధ్య కార్మికులు అందరికీ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య విషయమై వ్యక్తిగత



పుస్తకం ఇవ్వడం జరుగుతుందని, తద్వారా కార్మికునికి ఎప్పుడు ఏ ఆరోగ్య సమస్య వచ్చినా సులువుగా వైద్యం చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఆరోగ్య పరీక్షలు, భీమా సౌకర్యం పారిశుధ్య కార్మికులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మున్సిపల్ చైర్ పర్సన్ పి. మహేష్ మాట్లాడుతూ.. కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే వనపర్తి జిల్లా ఆరోగ్యంగా పరిశుభ్రంగా ఉంటుందని అన్నారు. అందుకే పారిశుధ్య కార్మికుల ఆరోగ్య నిమిత్తం ప్రతి నెల హెల్త్ క్యాంపు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ వి.కృష్ణ, కౌన్సిలర్లు, పారిశుధ్య కార్మికులు, లీడ్ బ్యాంక్ సిబ్బంది, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధన కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలి

– కొండా లక్ష్మణ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్

**వనపర్తి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):**
కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధన కోసం తెలంగాణలోని ప్రతి పౌరుడు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూ 109వ జయంతి వేడుకలను శుక్రవారం ఉదయం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో జిల్లా బి.సి. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు, పద్మశాలి సంఘం నాయకులు కొండా లక్ష్మణ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాధన కొరకు పోరాటం చేసిన మహనీయులను తెలంగాణ సమాజం ఎల్లప్పుడూ స్మరించుకుంటూ, వారు చూపిన అడుగుజాడల్లో నడుస్తుంది అన్నారు. మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వ పరంగా నిర్వహిస్తుందని తెలిపారు. మహనీయుల ఆశయ సాధన కొరకు రాబోయే రోజుల్లో మరింత కృషి చేస్తామని ఇందులో ప్రజలు తమవంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పద్మశాలి సంఘం చైర్మన్ సతీష్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో



తొలి, మలి విడత కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, బి.సి. సంక్షేమ శాఖాధికారి బి. సుబ్బారెడ్డి, జిల్లా అధికారులు, బి.సి. పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్, కోళ్ల వెంకటేష్, యం. దేవన్న నాయుడు, పద్మశాలి సంఘం నాయకులు సతీష్ యాదవ్, జె వెంకట్రములు, శ్రీనివాసులు, సత్యనారణ, రాములు బాలస్వామి శ్రీనివాసులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):**
నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలోని లయన్స్ క్లబ్ భవనం నందు లయన్స్ క్లబ్ ఆఫ్ మఖ్తల్ భీమా ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించినట్లు అధ్యక్షులు డివి చారి తెలిపారు. ప్రోగ్రాం చైర్మన్ ఆడెం శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా నిలిచిన టీచర్లను శాలువా పూలమాలలతో సత్కరించి జ్ఞాపిక అందజేశామని అన్నారు. తాజాగా ఎంఈఓ బాధ్యతలు చేపట్టిన అనిల్ గౌడ్ తో పాటు జిహెచ్ఎంలు జాకీర్ హుస్సేన్, నగరేశ్వరయ్య, ఇతర ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, రత్న, స్పందనలను సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు డివి చారి మాట్లాడుతూ సమాజంలో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది గురువులు మాత్రమేనని తెలిపారు. సమాజ భవిష్యత్తు గురువుల చేతుల్లో మాత్రమే ఉందన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ శ్రవణ్ కుమార్ రెడ్డి, కోశాధికారి అంజన్ ప్రసాద్, సీనియర్ సభ్యులు రాజుల ఆశిరెడ్డి, రవికుమార్, రమేష్ రావు, అంబాదాస్, గవినోళ్ల జైపాల్ రెడ్డి, సూగురు జైపాల్ రెడ్డి, మఠం వాదిరాజ్ , ఇతర ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# చెరువులను రక్షించాలి



**నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి 27 సెప్టెంబర్**
నాగర్ కర్నూలు జిల్లాకు హైడ్రాను విస్తరింపజేసి చెరువులను రక్షించాలని బహుజన ముక్తి పార్టీ పార్లమెంటరీ ఇంచార్జి గద్దం విజయ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్డీఓకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఉన్న కేసరి సముద్రం, నాగన్న చెరువులో కొందరు అక్రమ కట్టడాలను వెంచర్లు,ఫామ్ హౌస్ లు కడుతూ చెరువుల విస్తీర్ణాన్ని తగ్గిస్తున్నారని అన్నారు.అదేవిధంగా తాడూరు మండలంలోని చింత కుంట కొత్తచెరువుతో పాటు జిల్లాలోని వివిధ గ్రామాలలో ఉన్న చెరువులు ఆక్రమణ కు గురవుతూ నీటి నిల్వ సామర్థ్యం తగ్గి భూగర్భ జలాలు అడుగంటిపోయి భవిష్యత్తు మానవాళికి సమస్త జీవులకు నీరు దొరకని పరిస్థితి ఏర్పడబోతుందని అన్నారు.నిబంధనల ప్రకారం బఫర్ జోన్లలో కట్టడాలు అక్రమ నిర్మాణాలను చేపడుతుంటే ఇరిగేషన్ శాఖ గాని రెవెన్యూ శాఖ గాని పాలకులు గాని చూస్తూ తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా హైదరాబాద్ మాదిరిగా జిల్లాకు హైడ్రాను విస్తరింపజేసి చెరువులను కాపాడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇన్చార్జ్ నరేందర్,కల్మూరి శేఖర్,ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# సేవకు హద్దు లేదు

**-సేవ చేసే గుణంఅందరికి ఉండదు**



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 27:**
జోగులాంబ గద్వాల్ జిల్లా రాజోలి మండలంలోని,మాన్ దొడ్డి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శాంతినగర్ వాసి షేక్ అస్లాం షరీఫ్ తన తండ్రి షేక్ ఖాదర్ షరీఫ్ 29వ వర్ధంతి సందర్భంగా పాఠశాలలో జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల మాన్ దొడ్డి ప్రధానోపాధ్యాయులు హరున్ రషీద్ మాట్లాడుతూ..సేవకు హద్దు లేదు,సేవ చేసే గుణం అందరికీ ఉండదు అని తండ్రి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం విద్యార్థిని,విద్యార్థులకు అస్లాం ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం అభినందనీయం అన్నారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో పాటు గ్రామంలోని రెండు ప్రాథమిక పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులు ప్రధానం చేశారు,అలాగే పాఠశాలకు అవసరమైన సామాగ్రిని కూడా ఇచ్చారు.అస్లాం ఈ సందర్భంగా పలువురుని సన్మానించారు.పాఠశాల ఉపాధ్యాయ బృందం కలిసి షేక్ అస్లాం షరీఫ్ ని సన్మానించారు.ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు హరున్ రషీద్. ఉపాధ్యాయ బృందం మరియు హై స్కూల్ పూర్వ విద్యార్థులు ఖలీల్,రంగస్వామి, సురేష్,యుగంధర్ మైబు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో సహాయకులకు శిక్షణ కార్యక్రమం

**-పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ.**



**అచ్చంపేట సెప్టెంబర్ 27 ( ప్రజా జ్యోతి ):**
అచ్చంపేట మండలంలోని నడింపల్లి గ్రామంలో మిషన్ భగీరథ ఆధ్వర్యంలో సహాయకులకు శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి సరఫరా చేసే సహాయకులకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుంది అని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న మంచినీటిని గ్రామాలకు ప్రజలందరికీ త్రాగునీరు వినియోగించుకునేలా సహాయకులు అందుబాటులో ఉండి పరిచయాలని అన్నారు. ప్రతి గ్రామపంచాయతీ నుండి ఒక వ్యక్తిని మండల స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, చేతి పంపుల మరమ్మత్తులు, పైపులైన్లు లీకేజీలు అరికట్టడం, పంపు సెట్లు, ప్యానెల్ బోర్డుల నిర్వహణ, నీటి నాణ్యత పరీక్షల పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా మంచినీటి సరఫరాను మెరుగుపరుస్తూ ఎక్కడ కూడా నీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డిఈ హేమలత, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

# వయో వృద్ధులకు జిల్లా యంత్రాంగం అండగా ఉంటుంది






**- జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో వయోవృద్ధుల ర్యాలీ**
**- కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్**

**వనపర్తి టౌన్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):**
వయో వృద్ధులకు జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో వనపర్తి కేడిఆర్ పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుండి బాలుర జూనియర్ కాలేజీ వరకు వయోవృద్ధుల ర్యాలీ ( వాక్తాన్ ) నిర్వహించారు. ఈ ర్యాలీని అడిషనల్ కలెక్టర్ సంచిత గంగ్వార్ జెండా ఊపి ప్రారంభించారు. వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారి సంక్షేమం కోసం పాటు పడుతున్నామని తెలిపారు. తల్లి దండ్రుల బాధ్యత పిల్లలదే అని వారిని జాగ్రత్తగా చూసుకోవాలని, లేనిచో చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, డిస్టిక్ యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ సుధీర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ గంధం నాగరాజు, పోలీస్ డిపార్ట్మెంట్ వారు, రిటైర్డ్ సీనియర్ సిటిజన్ సంఘం సభ్యులు వీణాచారి, సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులు సూర్యనారాయణ, వీరయ్య, సూపరిండెంట్ అరుంధతి, అన్ని విభాగాల అధికారులు సిబ్బంది, జిల్లా వయోవృద్ధుల కమిటీ మెంబెర్స్, ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్వాహకులు మరియు ఇన్ మేట్స్, వయోవృద్ధులు తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజీ

**-బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ అధ్యక్షుడుమేకల రాజేందర్**
**-బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు**



**కల్వకుర్తి సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):**
బడుగు బలహీనవర్గాల స్ఫూర్తి ప్రదాత ప్రజాస్వామిక వాది,మానవతావాది,ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ అధ్యక్షుడు మేకల రాజేందర్ అన్నారు. శుక్రవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి బీసీ సబ్ ప్లాన్ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ సత్యం, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, బిజెపి నాయకులు రాంభూపాల్ రెడ్డి, లు హాజరయ్యారు అనంతరం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజమైన త్యాగానికి ఆయన నిలువెత్తు నిదర్శనం అని,1952 లో జరిగిన ముల్కి ఉద్యమం లో ఆయన కీలకపాత్రను పోషించారని అన్నారు. 1969 లో మంత్రి పదవిని త్యాగం చేశారని, అనంతరం తెలంగాణ సిద్ధించే వరకు ఎలాంటి అధికారిక పదవులు తీసుకోనని ఆయన నిర్ణయించుకున్నారని , 99 సంవత్సరాల వయస్సులో సైతం తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసిన ఘనత వారిదని వారు స్పష్టం చేశారు. వారి జీవితం తెలంగాణ రాష్ట్రం కోసం అర్పించారని, ఏమిచ్చినా , వారి రుణం తీర్చుకోలేమని పవిత్రమైన, స్వార్థరహితమైన వారి అసమాన పోరాట శైలి గొప్పదని అన్నారు. రాజకీయాల్లో మాకు స్ఫూర్తి నిచ్చిన కొంతమంది రాజకీయ నాయకులలో వీరు ముఖ్యులు అని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి, జేఏసీ కన్వీనర్ సదానందం గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్ గౌడ్,మాజీ సర్పంచ్ లు సుదర్శన్ రెడ్డి,దామోదర్ గౌడ్, టిఎన్జీవో నాయకులు వెంకటేష్,ప్రమోద్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు యాదవ్,బిజెపి నాయకులు దుర్గా ప్రసాద్,బోడ నరసింహ, రవి గౌడ్, బాబి,నాప శివ, జేఏసీ నాయకులు గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి పిఏసిఎస్ కృషి చేస్తుంది

**-పిఏసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి**




**కల్వకుర్తి సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):**
రైతులు ఆరుగాలం కష్టపడే రైతుల సంక్షేమం కోసం పిఎసిఎస్ కృషి చేస్తుందని చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని పిఎసిఎస్ కార్యాలయంలో మహాజన సభ నిర్వహించారు ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ రైతుల అభివృద్ధిని పెంపొందించాలని లక్ష్యంతో పిఎసిఎస్ బ్యాంకులలో రైతులకు గోల్డ్ లోను మంజూరు చేస్తూ తులానికి 52,000/- రూపాయలను 75 పైసల వడ్డీకి చెల్లించడం జరుగుతుందని రైతులకు తెలిపారు. వ్యవసాయ పనుల నిమిత్తం డబ్బులు అవసరమైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు . ఈ మహాసభలో కాప్ లోన్స్,దీర్ఘకాలిక లోన్స్ గురించి తీర్మానించడం జరిగింది.ఈ సంవత్సరం కొత్త కాప్ లోన్స్,ధీర కాలిక లోన్లు అవసరమైన రైతులు బ్యాంకులను సంప్రదించి సరైన పత్రాలను చూయించి రుణాలను పొందవచ్చు అని సూచించారు.ఈకార్యక్రమంలోపిఎసిఎస్ వైస్ చైర్మన్ శ్యాంసుందర్,డైరెక్టర్లు పుల్లారెడ్డి, రాములు, కృష్ణ గౌడ్, వెంకటయ్య, శ్రీనివాసులు,శ్రీనివాసరావు, ఎండి సలీమా బేగం,సీఈవో వెంకటరెడ్డి పిఎసిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పలు గ్రామాల్లో డ్రై డే కార్యక్రమాలను, అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్





**వనపర్తి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):**

స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతి పారిశుధ్య కార్మికులకు వైద్య ఆరోగ్య పరీక్షలు, జీవన్ జ్యోతి, సురక్ష యోజన భీమా చేయించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం ఉదయం డ్రై డే కార్యక్రమంలో భాగంగా వనపర్తి మండలం అంజనగిరి, పాన్గల్, బండపల్లి గ్రామాల్లో పర్యటించారు. గ్రామాల్లో జరుగుచున్న డ్రై డే కార్యక్రమాలను పరిశిలించడంతో పాటు అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాటశాల పనులు పూర్తి అయిన వాటికి మెజర్మెంట్ బుక్ సిద్ధం చేసి సోమవారం లోగా ఇవ్వాలని ఆదేశించారు. గ్రామాల్లో ఉన్న పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారా లేదా? జీవన్ జ్యోతి, సురక్ష యోజన వంటి భీమా పాలసీలు పూర్తి అయ్యాయ లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమం అక్టోబర్ 2వరకు నిర్వహించడం జరుగుతుందనీ ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతి మల్టి పర్పస్ వర్కర్లకు వైద్య వైద్య పరీక్షలు, భీమా పాలసీలు చేయించి బ్యాంకు అకౌంటుకు అనుసంధానం చేయించాలని గ్రామీణాభివృద్ధి శాఖ అధికారిని ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలక్టర్ ఆదేశించారు. శుక్రవారం పానగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గర్భిణీల ఈ. డి.డి. రిజిస్టరు, త్రైమాసిక ఏ.ఎన్.సి. చెకప్, స్టాక్ రిజిష్టర్లను పరిశీలించారు. లేబర్ రూమ్ ను పరిశీలించిన కలక్టర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్య పెంచాలని సూచించారు. బండ పల్లి గ్రామాన్ని సందర్శించిన కలక్టర్ మండల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల విద్యా సామర్థ్యం పెంచాల్సిన అవసరం ఉందని మండల విద్యా అధికారిని ఆదేశించారు. అనంతరం డ్రై డే కార్యక్రమాన్ని పరిశీలించిన కలక్టర్ వర్షాకాలం అయ్యే వరకు ప్రతి శు క్రవారం, మంగళవారం డ్రై డే కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారి, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఉమాదేవి, వనపర్తి తహసిల్దార్ రమేష్ రెడ్డి, పానగల్ ఎంపీడీఓ గోవింద రావు, మెడికల్ ఆఫీసర్ తదితరులు కలక్టర్ వెంట ఉన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి





**-పాఠశాల అదనపు గదుల నిర్మాణానికి 60 లక్షల మంజూరు.**

**-డివిజన్ స్థాయి క్రీడోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే: వంశీకృష్ణ.**

**అచ్చంపేట సెప్టెంబర్ 27( ప్రజాజ్యోతి ):**

అచ్చంపేట పట్టణంలోని సాయి నగర్ కాలనీలో జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ డివిజన్ స్థాయి క్రీడోత్సవాలు సెలక్షన్ కార్యక్రమంలో శుక్రవారం ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రీడలతోనే మానసిక,శారీరక ఉల్లాసంగా ఉంటారన్నారు. ప్రభుత్వం క్రీడాభివృద్ధికి అధిక మొత్తంలో నిధులు కేటాయిస్తుంది అని విద్యార్థులు క్రీడారంగంలో మరింత ఉన్నతంగా రాణించడానికి అన్ని రకాల వసతులు కల్పిస్తుందన్నారు. సాయి నగర్ జెడ్పి ఉన్నత పాఠశాలకు అదనపు గదుల నిర్మాణం కొరకై 60 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో అంబేద్కర్ నాలెడ్జి సెంటర్ కొరకై 60 లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగిందని త్వరలోనే ఆ పనులను ప్రారంభించి నిరుద్యోగ యువతీ యువకులకు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నటువంటి వారికి చక్కటి అవకాశం అని ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో ప్రతి మండలంలో కూడా రాజీవ్ గాంధీ మినీ స్టేడియాన్ని ఏర్పాటు చేయబోతున్నాం పైలెట్ ప్రాజెక్టుగా మూడు మండలాలకు తీసుకోవడం జరుగుతుందన్నారు. నల్లమల ప్రాంతంలో ఉన్నటువంటి విద్యార్థులు మట్టిలో మాణిక్యాలని వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ప్రభుత్వం తన వంతు సహాయం చేయడానికి ఎల్లవేళలా రుణపడి ఉంటున్నామని, విద్యార్థులందరూ కూడా విద్య పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదువుకొని నియోజకవర్గ, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయిలో మంచి పేరు ప్రతిష్టలు, ర్యాంకులు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, రామనాథం, రాములు, అంతటి మల్లేష్, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం



**కల్వకుర్తి సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి)**

కల్వకుర్తి మండలం మార్చాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కల్వకుర్తి వారి శ్రీవీరభద్రకంటిహాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు.డాక్టర్ వీర భద్ర మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రధానం అని మన పెద్దలు కంటి ప్రాముఖ్యతనుచెప్పకనే చెప్పారని అటువంటి నేత్రాలనుజాగ్రత్తగాపరిరక్షించుకోవాలన్నారు. తల్లిదండ్రులకు అవగాహన లేక ఎంతో మంది చిన్నారులు కంటిచూపునుకోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కళ్ళు ఆరోగ్యంగా ఉండాలంటే తాజా ఆకు కూరలు,విటమిన్ ఎ,పాలుఆహారంలోఎక్కువగా తీసుకోలని అన్నారు.ఫోన్లు, ల్యాప్ టాప్స్, కంప్యూటర్లు అధికంగా వినియోగించ వద్దని అన్నారు. కంప్యూటర్ వినియోగం సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి డా: వీర భద్ర వివరించారు. ఖర్చు లేకుండా కంటి ఆరోగ్యాన్ని పరిక్షించుకునే చిట్కాలను తెలిపారు. పాఠశాలలోని దాదాపుగా 250 విద్యార్థినీ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చిరంజీవివెంకటరమణ,ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు యాదయ్య గౌడ్,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# అడవుల పెంపకానికి వాసవి క్లబ్ ద్వారా సీడ్ బాల్స్ తయారీ



**కల్వకుర్తి సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):**

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆదేశాల మేరకు కోటి సీడ్ బాల్స్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు కల్వకుర్తి వాసవి క్లబ్ఆధ్వర్యంలో చిన్నారి విద్యార్థులకు సీడ్ బాల్స్ ఆవశ్యకత తెలుపుతూ నో వాయిస్ స్కూల్ వారి సహకారంతో పదివేల సీడ్ బాల్స్ తయారు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ కల్వ హరికృష్ణ, రీజియన్ చైర్మన్ జూలూరిసత్యనారాయణ ,జోన్ ఛైర్మెన్ కూన సంతోష్, వాసవి క్లబ్ ప్రెసిడెంటు చిదిరే శ్రీనివాసులు,జనరల్ సెక్రెటరీ కల్వ ఆంజనేయులు కోశాధికారి దుగ్గీ అశోక్ స్కూల్ యాజమాన్యం బృంగి వివేకానంద,పావని దేవి స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ కోతతో రైతుల కళ్ళలో ఆనందం

**-వ్యవసాయ అధికారి టి .నాగేందర్ రెడ్డి**

**మర్కూక్ సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి )**



ఎట్టకేలకు ఆయిల్ ఫామ్ కోత ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని మర్కూక్ మండల వ్యవసాయ అధికారి డాక్టర్ టి నాగేందర్ రెడ్డి అన్నారు .ఈ సందర్భంగా మర్కూక్ మండల పరిధిలోని ఇప్పలగూడెం గ్రామానికి చెందిన సామల సంజీవరెడ్డి వ్యవసాయ పొలంలో మండలంలోని మొదటిసారిగా ఆయిల్ ఫామ్ కోత ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా పంటను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గెల పరిమాణము మరియు బరువు ఆశించిన మేరకు వచ్చిందని రైతు సాగు చేస్తున్న పది ఎకరాలలో సుమారు నాలుగు నుంచి ఐదు టన్నుల దిగుబడి రావడానికి ఏమాత్రం సందేహం లేదని ఆయిల్ ఫామ్ రైతులకి శుభసూచకమని అన్నారు. ఈ పంటని నేరుగా నంగునూరు మండలంలోని నర్మెట్ట లో గల ఫ్యాక్టరీలోకి తరలించడం జరుగుతుందని ఇంకా రైతులకు ఆదాయం మొదలైందని అన్నారు. చాలామంది రైతులకు ఆయిల్ పంప్ పంటపై అవగాహన లేక నష్టపోతున్నారని ఇకనైనా సంజీవరెడ్డి లాంటి రైతులను స్వయంగా చూశాక మండలంలో మరింత ఆయిల్ ఫామ్ పంట వ్యాప్తి జరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. వారితోపాటు వ్యవసాయ విస్తరణ అధికారులు రజనీకాంత్ విష్ణువర్ధన్ ఆయిల్ఫెడ్ అధికారి విజయ్ రైతులు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**జగదేవపూర్,సెప్టెంబర్27(ప్రజాజ్యోతి)**

మండల కేంద్రమైన జగదేవపూర్ కు చెందిన నందకిశోర్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు బుద్ద నాగరాజు, బిఆర్ఎస్ మహిళ విభాగం మండల అధ్యక్షురాలు కవిత శ్రీనివాస్ రెడ్డిలు వేర్వేరుగా పరామర్శించారు. అనంతరం ఆర్థిక సహాయం అందించి మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో నాయకులు బుద్ద సత్యం, శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పి .ఆర్. టి. యు .టీఎస్ మండల నూతన కమిటీ ఎన్నిక

**చిన్నకోడూర్, సెప్టెంబర్ 27( ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని పి. ఆర్ .టి .యు నూతన కమిటీ శుక్రవారం రోజు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. పి. ఆర్. టి .యు మండల అధ్యక్షులు భూమిరెడ్డిగా, ఉపాధ్యక్షులుగా వేణుగోపాల్,ప్రధానకార్యదర్శి ,కిషన్ రెడ్డి, కార్యదర్శి రమేష్ ,ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ ఎస్ జీ టీలు. రేషన్లలై ఓషన్ జీవో 25 ను వెంటనే ఆపివేలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలి

**- యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి గజ్వేల్ వెంకట్ కిరణ్ డిమాండ్**

**జగదేవపూర్, సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి)**



టిఎస్ యుటిఎఫ్ జగదేవపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో పలు పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులను ఉద్దేశించి టిఎస్ యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి గజ్వేల్ వెంకట్ కిరణ్ మాట్లాడుతూ అసమంజసమైన రేషనలైజేషన్ ఉత్తర్వులు అశాస్త్రీయమైన సర్దుబాటు జి.ఓ. 25ను సవరించాలని, సర్దుబాటు కు ముందే బదిలీ అయిన యస్. జి. టి. లను రిలీవ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలల్లో తరగతికొక టీచరు ఉండాలని, ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు టీచర్లు ఉండాలని, ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి 1:20 గా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను మీడియం వారీగా లెక్కించాలని, అదనపు ఉపాధ్యాయులను 1:30 నిష్పత్తిలో లెక్కించాలని డిమాండ్ చేశారు. 2021 ఆగస్టులో ఏకపక్షంగా ఇచ్చిన హేతుబద్ధీకరణ జిఒ 25 పట్ల సర్వత్రా వ్యతిరేకత రావటంతోనే అమలు చేయకుండా నిలిపివేశారని, ఇప్పుడు అదే జిఒ లోని నిబంధనల ప్రకారం ఉపాధ్యాయులను సర్దుబాటు చేయటం వలన పాఠశాలలకు నష్టం కలుగుతుందని, పలు పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారి మూసివేతకు దారితీస్తాయన్నారు. జిఒ 25 లోని నిబంధనలు సవరించాలని ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం టిఎస్ యుటిఎఫ్ నిరంతరం పనిచేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం తానిచ్చిన హామీ మేరకు సిపిఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని, ఎస్జీటీ ఉపాధ్యాయులకు పిఎస్ ప్రధానోపాధ్యాయులుగా వన్ ప్రమోషన్ ఇచ్చి ఎస్జీటీ సమస్యలను పరిష్కరించాలని, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపి 30 శాతం ఫిట్ మెంట్ వెంటనే పిఆర్సి అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న డిఏలు వెంటనే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు బోధ నేతర పని భారం తగ్గించాలని, 317 సమస్యలన్ని పరిష్కరించాలని, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్స్ అన్నింటిని వెంటనే క్లియర్ చేయాలని,గురుకుల పాఠశాల సమస్యలను పరిష్కరించాలని, కేజీబీవీ సమస్య పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రం సిద్దిపేట యుఎస్పిఎస్ భాగస్వామ్య సంఘాల ఆధ్వర్యంలో జీఓ 25 సవరించాలని జరుగుతున్న ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చేరియాల రాంచంద్రం, కృష్ణ ,మండల నాయకులు, పర్శరాములు, శ్రీశైలం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**తొగుట సెప్టెంబర్27 (ప్రజా జ్యోతి):**

తొగుట మండల పరిధిలోని గుడికందుల గ్రామానికి చెందిన జిలాల్ పురం కనకవ్వకు రూ. 15 వేలు, కావ్యకు రూ. 13 వేలు, చిన్న రంగారి అజయ్ కు రూ. 13500 సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం మెదక్ ఎంపి రఘునందన్ రావు బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**జగదేవపూర్,సెప్టెంబర్27(ప్రజాజ్యోతి)**

మండల కేంద్రమైన జగదేవపూర్ కు చెందిన నందకిశోర్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు బుద్ద నాగరాజు, బిఆర్ఎస్ మహిళ విభాగం మండల అధ్యక్షురాలు కవిత శ్రీనివాస్ రెడ్డిలు వేర్వేరుగా పరామర్శించారు. అనంతరం ఆర్థిక సహాయం అందించి మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో నాయకులు బుద్ద సత్యం, శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి మరియు వరి పంటల పరిశీలన

**జగదేవపూర్, సెప్టెంబర్27(ప్రజాజ్యోతి)**

మండలంలోని బస్వాపూర్ మరియు తిమ్మాపూర్ గ్రామలలోని పత్తి వరి మరియు మొక్కజొన్న పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి వసంతరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు నెలాఖరు మరియు సెప్టెంబర్ మొదటి వారంలో కురిసిన భారీ వర్షాల కారణంగా పంటలకు చీడపీడల బెడద పెరుగుతున్నట్టు గమనించి రైతులకు తగు సూచనలు చేశారు. పత్తి పంటలో రసం పిలిచే పురుగులు మరియు పొగాకు లద్దె పురుగును గమనించినట్లు దీని నియంత్రణకు రైతులు ఎకరానికి మీటరు1లీటర్ వేప నూనెను (1500 %ప్రావీ%) గానీ లేదా ఇమిడ క్లోప్రిడ్ 60 మిల్లీలీటర్లు గాని లేదా అసిట మాప్రైడ్ 100 గ్రాములు గాని లేదా అసిఫేట్ 300 గ్రాములు గాని 200 మీటర్లు నీటిలో కలుపుకొని పది రోజుల వ్యవధిలో రెండుసార్లు పై మందులు మార్చి పిచికారి చేసుకోవాలని అలాగే పొగాకు లద్దె



పురుగును నియంత్రించడానికి లార్విన్ ను 200 గ్రాములు గాని లేదా ఫ్లుబెండమైడ్ 60 గ్రాములు ఎకరానికి పిచికారి చేసుకోవాలని సూచించారు. వరిలో బ్యాక్టీరియల్ ఆకు ఎండు తెగులు ను నివారించడానికి1 గ్రాము ప్లాంట మైసిన్ మరియు 30 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్ ను 10 లీటర్ల నీళ్లలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి కిరణ్ మరియు రైతులు పాల్గొన్నారు.

# త్వరలో ప్రతి కుటుంబానికి స్మార్ట్ కార్డు అందజేస్తాం







- ప్రతిపక్ష పార్టీలు అభివృద్ధిలో అధికార పార్టీకి సలహాలు సూచనలు ఇచ్చి సహకరించారు
- మంత్రి కొండా సురేఖ

**చేర్యాల ప్రజాజ్యోతి:**

చేర్యాల పట్టణ కేంద్రం లోని రేణుక గార్డెన్ లో శుక్రవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అధ్యక్షతన చేర్యాల, కొమురవెల్లి, మద్దూర్, దుల్మిట్ట మండలాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ,షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ . ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో దివంగతముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అమలు చేసినసంక్షేమ పథకాలు ఎన్నో ఉన్నాయని, వాటిని నేటిప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలనునెరవేర్చుతుందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలవల్ల రాష్ట్రం ఆర్థికంగా కోలుకోవడానికి సమయంపడుతుందని, అందుకే సంక్షేమ పథకాలు కాస్తఆలస్యమవుతున్నాయని చెప్పారు. నియోజకవర్గ పరిధిలోని నిరుపేదలకు 3500 ఇందిరమ్మ ఇళ్లను త్వరలోనే మంజూరు చేస్తాం అని హామీ ఇచ్చారు.రేషన్ కార్డులను బదులుగా ప్రతి కుటుంబానికి స్మార్ట్ కార్డు ఇవ్వవడం జరుగుతుంది అని తెలియజేశారు.ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న ప్రభుత్వానికి సూచనలు ,సలహాలుఇచ్చి అభివృద్ధి లో తోడ్పాడాలి అన్నారు

**ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**

చేర్యాల, దుల్మిట్ట పనులు ప్రారంభం లో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం ఉంటే సహించేది లేదని మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు.చేర్యాల కోర్టు, పలు గ్రామాల రోడ్డు మరమ్మతులు చేయాలని కోరారు.కొమురవెల్లి ఆలయానికి 132 ఎకరాల భూమి ఉంది.. మిగితా భూమిని అక్రమనలకు గురి కాకుండా దేవాలయానికి పట్టా చెయ్యాలి అని కోరారు.

**నిరసన సెగ**

కాంగ్రెస్ ప్రజా పాలనలో భాగంగా ఏర్పాటు చేసిన ఆరు గ్యారంటీలో భాగంగా కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన 1,16,000/- వేల రూపాయలతో పాటు మేము అధికారంలోకొస్తే తులం బంగారం ఇస్తానని చెప్పి ఇప్పటివరకు ఇవ్వడం లేదని మంత్రి కొండ సురేఖ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసంచేసారని ఫ్ల కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. నిరసన లో భాగంగా బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గదరాజ చందు మాట్లాడుతూ తులం బంగారం ఇస్తానని హామీ ఇచ్చి మోసం చేయడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మాత్రమే సాధ్యమైందని విమర్శించారు.

**ఉద్రిక్త వాతావరణం**

సభ ప్రాంగణంలోకి పల్లా రాజేశ్వర్ రెడ్డి రాగానే బిఆర్ఎస్ నాయకులు జై పల్లా జై పల్లా అంటూ నినాదాలు చేయడంతో వారికి దీటుగా జై కాంగ్రెస్ జై కొమ్మూరి అంటూ కాంగ్రెస్ కార్యకర్తలు నినాదం చేయడంతో సభా ప్రాంగణంలో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలి

- యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి గజ్వెల్ వెంకట్ కిరణ్ డిమాండ్

**జగదేవపూర్, సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి)**

టిఎస్ యుటిఎఫ్ జగదేవపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో పలు పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులను ఉద్దేశించి టిఎస్ యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి గజ్వెల్ వెంకట్ కిరణ్ మాట్లాడుతూ అసమంజసమైన రేషనలైజేషన్ ఉత్తర్వులు అశాస్త్రీయమైన సర్దుబాటు జి.ఓ. 25ను సవరించాలని,సర్దుబాటు కు ముందే బదిలీ అయిన యస్. జి. టి. లను రిలీవ్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థి నిష్పత్తి 1:20 గా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను మీడియం వారీగా లెక్కించాలని, అదనపు ఉపాధ్యాయులను 1:30 నిష్పత్తిలో లెక్కించాలని డిమాండ్ చేశారు. 2021 ఆగస్టులో ఏకపక్షంగా ఇచ్చిన హేతుబద్ధీకరణ జిఓ 25 పట్ల సర్వత్రా వ్యతిరేకత రావటంతోనే అమలు చేయకుండా నిలిపివేశారని, ఇప్పుడు అదే జిఓ లోని నిబంధనల ప్రకారం ఉపాధ్యాయులను సర్దుబాటు చేయటం వలన పాఠశాలలకు నష్టం కలుగుతుందని, పలు పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారి మూసివేతకు దారితీస్తాయన్నారు. జిఓ 25 లోని నిబంధనలు సవరించాలని ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం టిఎస్ యుటిఎఫ్ నిరంతరం పనిచేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం తానిచ్చిన హామీ మేరకు సిపిఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని, ఎస్జీటీ ఉపాధ్యాయులకు పిఎస్



ప్రధానోపాధ్యాయులుగా వన్ ప్రమోషన్ ఇచ్చి ఎస్జీటీ సమస్యలను పరిష్కరించాలని, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపి 30 శాతం ఫిట్ మెంట్ వెంటనే పిఆర్సి అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న డిఏలు వెంటనే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు బోధ నేతర పని భారం తగ్గించాలని, 317 సమస్యలన్ని పరిష్కరించాలని, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్స్ అన్నింటిని వెంటనే క్లియర్ చేయాలని,గురుకుల పాఠశాల సమస్యలను పరిష్కరించాలని, కేజీబీవీ సమస్య పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రం సిద్దిపేట యుఎస్పిఎస్ భాగస్వామ్య సంఘాల ఆధ్వర్యంలో జీఓ 25 సవరించాలని జరుగుతున్న ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చేరియాల రాంచంద్రం, కృష్ణ ,మండల నాయకులు, పర్శరాములు, శ్రీశైలం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే హరీష్ రావు పరామర్శ



**నంగునూరు ప్రజాజ్యోతి:**

శుక్రవారం నర్మేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ సీనియర్ నాయకురాలు లచ్చవ్వ మృత దేహానికి నివాళ్లు అర్పించారు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు వారి కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటానని భరోసానిచ్చారు.అదేవిదంగా గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త గందమల్ల ఎల్లయ్య, నాయిని పుష్ప ఇటీవల మృతి చెందగ వారి కుటుంబాలను హరీష్ రావు పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

# ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపిన జర్నలిస్టులు



**చేర్యాల ప్రజాజ్యోతి:**

చేర్యాల పట్టణ కేంద్రంలోని రేణుక గార్డెన్ లో శుక్రవారం లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు అటవీ పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కొండ సురేఖ. ఈ సందర్భంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపు పై మంత్రి కొండా సురేఖ తో చర్చించారు. ఈ విషయంపై మంత్రి కొండ సురేఖ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. %ఖఔజే (×జీఖ%) సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు మంతెన చంద్రారెడ్డి జర్నలిస్టుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు తుంగ పవన్, జిల్లా అజయ్ కుమార్ జర్నలిస్టులు మలిపెద్ది బాలింగం, నర్సిరెడ్డి, తాళ్లపల్లి రాజు, ఓరుగంటి శ్రీకాంత్ ,కొట్టే కరుణాకర్, సలీం బిజ్జ రాము, ఆడెపు విజయ్ ,కృష్ణ, గదరాజు రాజు, షాబీర్ పాషా, జితేందర్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు

# త్యాగానికి ప్రతీక కొండా లక్ష్మణ్ బాపూజీ

**మెదక్ (ప్రజాజ్యోతి) :**



బలహీనవర్గాల ఆత్మగౌరవపతాక… త్యాగానికి ప్రతీక కొండా లక్ష్మణ్ బాపూజి అని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని స్థానిక రాందాస్ చౌరస్తా లోని ఆయన జయంతిని పురస్కరించుకోని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## బీజేపీ లో చేరిన బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు.పురం మహేష్ ముదిరాజ్...



మనోహరాబాద్,సెప్టెంబర్ 27 ( ప్రజా జ్యోతి)

మండలంలోని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పుర మహేష్, వంద మందితో బిజెపి పార్టీలో చేరారు. బిజెపి మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు మనోహరాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు పురం మహేష్ ముదిరాజ్ను బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండల పార్టీ అధ్యక్షుడు పురం మహేష్ మాట్లాడుతూ బిజెపి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత బిజెపి పార్టీ దే అని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పురం మహేష్ అన్నారు. వీరితో పాటు ముదిరాముప్పిరెడ్డిపల్లి మాజీ ఉప సర్పంచ్ సత్యనారాయణ భారతీయ జనతా పార్టీ సంక్షేమ పథకాలకు నరేంద్ర మోదీ అభివృద్ధి కి ఆకర్షతులై శుక్రవారం మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు. తన నివాసంలో కలిసి బిజెపి పార్టీలో చేరామని మండల పార్టీ అధ్యక్షుడు పురం మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నరేందర్ చారి రాష్ట్ర సర్పంచ్ల ఫోరమ్ ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ అసెంబ్లీ కన్వీనర్ సాయిబాబా, మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్ గౌడ్,జిల్లా నాయకులు శేఖర్ ముదిరాజ్,నర్సిములు ముదిరాజ్,కాళ్ళకల్ గ్రామ అధ్యక్షుడు కొత్తూరు మల్లేష్,కుమ్మరి నాగరాజు మండల నాయకులు, రాకేష్, సాయిబాబా, అనిల్ గౌడ్, వెంకట్ గౌడ, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవుని ఆశీస్సులతో ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలి

## 78 వ చర్చి ఆవిర్భావ వేడుకలకు హాజరుకావడం సంతోషకరంగా ఉంది

-ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్



మెదక్ (ప్రజాజ్యోతి) :

దేవుని ఆశీస్సులతో ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మెదక్ కెథిడ్రల్ చర్చి 78వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మెదక్ కెథిడ్రల్ చర్చి పెద్దలు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 79వ చర్చి వార్షికోత్సవంలో పాల్గొనడం సంతోషకరంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, కౌన్సిలర్ దాయర లింగం, దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, ప్రవీణ్ గౌడ్, బొజ్జ పవన్, రాగి అశోక్, సమీ, ఎస్.డి. క్రిష్ణ, పోచేందర్, శ్రీనివాస్ చౌదరి, పేరూరి శంకర్, బాని, మందుగుల గంగాధర్, సంగమేశ్వర్, సంపత్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రోటోకాల్ ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలి

-బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ.

రాయపోల్ సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి

ప్రజల ఓట్లతో ఎన్నికైన ప్రజా ప్రతినిధులు ఉండాల్సిన కార్యక్రమంలోపార్టీ నాయకులను ఆహ్వానిస్తూ ప్రోటోకాల్ ఉల్లంఘించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ డిమాండ్ చేశారు.గురువారం రాయపోల్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రోటోకాల్ ఉల్లంఘన పై చర్యలు తీసుకోవాలని, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డికి ప్రభుత్వ అధికారిక కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించి ప్రోటోకాల్ ఉల్లంఘన చేశారన్నారు. ప్రభుత్వ కార్యక్రమానికి సంబంధం లేని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డిని వేదిక మీద కూర్చోబెట్టారు. స్థానిక ఎమ్మెల్యే పలుమార్లు ప్రోటోకాల్ పాటించని వారికి కిందికి పంపించాలని మైక్ ద్వారా చెప్పినా, అధికారులు స్పందించలేదన్నారు.చెరుకు శ్రీనివాస్ రెడ్డి వేదిక మీదనే ఉండటంతో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలిపారు. దీనికి బదులుగా కాంగ్రెస్ నాయకులు నినాదాలు చేయడంతో సభలో శాంతి బద్రతల సమస్య ఏర్పడిందన్నారు. అధికారులు, పోలీసులు సైతం కాంగ్రెస్ నాయకులకు వత్తాసు పలుకుతూ బీఆర్ఎస్ నాయకులపై జులుం ప్రదర్శించారని, పట్టణ అధ్యక్షులు పల్లె వంశీ కృష్ణ గౌడ్ ను స్టేజీ మీది నుండి తోసేశారని ఆయన ఖండించారు.శాంతి యుతంగా ఉన్న దుబ్బాక నియోజకవర్గంలో అధికారుల ప్రోటోకాల్ ఉల్లంఘన మూలంగా ఉద్రిక్తలకు కారణమవుతుందన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులకు కొంతమంది అధికారులు కొమ్ము కాస్తున్నారని,వారు పద్ధతి మార్చుకోవాలన్నారు.



కాంగ్రెస్ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఫోటో మాత్రం వేసి మిగతా ఎమ్మెల్సీల ఫోటో వేయకుండా అవమానించారని పేర్కొన్నారు.దుబ్బాకలో కార్యక్రమం నిర్వహించి స్థానిక శాసన సభ్యులు కొత్త ప్రభాకర్రెడ్డి ఫోటోను సైతం చిన్నగా వేసి అవమానించారని పేర్కొన్నారు.ఎమ్మెల్యేకు జరిగిన అవమానాన్ని నియోజకవర్గ ప్రజలకు జరిగిన అవమానంగా భావిస్తున్నామని, కళ్యాణ లక్ష్మి 'షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని సైతం పలు సార్లు వాయిదాలు వేయడంతో లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారని,కావున పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి, అలాగే ప్రోటోకాల్ ఉల్లంఘనకు పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలను, ప్రోటోకాల్ ఉల్లంఘన పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవలని కోరారు.శాంతి బద్రతల సమస్యలకు కారణమవుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి లింగాయపల్లి యాదగిరి, మాజీ సర్పంచ్ కరుణాకర్, మాజీ ఎంపీటీసీ రాజు గౌడ్, మాజీ ఉపసర్పంచ్ మల్లేశం, నాయకులు రంగారెడ్డి, బాల నర్స్, మురళి ,తిరుపతి నర్సింలు, వెంకటరెడ్డి, నవీన్ గౌడ్, బాలరాజ్ గౌడ్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## పారా బేసిక్ కోర్సును పూర్తి చేసిన యన్ సీసీ కడెట్ సర్జన్ట్ నిరంజన్ రెడ్డి

-నిరంజన్ రెడ్డి ని అభినందించిన వైస్ డా పి. అయోధ్య రెడ్డి వైస్ ప్రిన్సిపాల్

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :

సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం తృతీయ సంవత్సరం చదువుతున్న సర్జంట్ నిరంజన్ రెడ్డి ఆగ్రాలో పారా బేసిక్ కోర్సును పూర్తి చేసినట్లు కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపల్ డాక్టర్ అయోధ్య రెడ్డి శుక్రవారం తెలిపారు. ఆగ్రా ఎయిర్ ఫోర్స్ బృందం వారిచే సెప్టెంబర్ రెండవ తారీఖు నుండి ఇరవై నాల్గవ తారీఖు వరకు నిర్వహించబడిన ఈ జాతీయ శిబిరంలో దేశ నలుమూలల నుండి యాభై కేడేట్ లు పాల్గొన్నట్లు కరీంనగర్ బెటాలియన్ తరపున సిద్దిపేట కళాశాల నుండి నిరంజన్ రెడ్డి మాత్రమే ఎంపిక అయినట్లు కళాశాల యన్ సీ సీ ఆఫీసర్ కెప్టెన్ డాక్టర్ భవాని తెలిపారు. ఈ సందర్భంగా సర్జెంట్ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ పారా గ్లైడింగ్, పారా సైలింగ్ పూర్తి చేయడానికి కావాల్సిన పారా బేసిక్ కోర్సుకు తను ఆగ్రాలో హాజరైనందుకు చాలా గర్వంగా ఉందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డా. జి.సునీత, వైస్ ప్రిన్సిపాల్



డా. పి అయోధ్య రెడ్డి, ఏ.ఓ. సులేమాన్, యన్.సీ.సీ ఆఫీసర్ డా ఎం. భవాని నిరంజన్ రెడ్డి ని అభినందించారు.

# “డిజెఎఫ్” సిద్దిపేట జిల్లా కమిటీ ఎన్నిక

-అధ్యక్షుడిగా.. పొన్నాల రవీందర్

కోహెడ సెప్టెంబర్.27 (ప్రజా జ్యోతి)

తెలంగాణ డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జాతీయ, రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోల శ్రీనివాస్, రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ చైర్మన్ మల్లయ్య మహర్షి, జేపీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ చింతకింది సింగరయ్యల అధ్యక్షతన శుక్రవారం డిజెఎఫ్ సిద్దిపేట జిల్లా కమిటీని నియమించారు. సభ్యులందరి సమక్షంలో.. జిల్లా కమిటీ అధ్యక్షులుగా పొన్నాల రవీందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఉపాధ్యక్షులుగా గుర్రపు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గొర్ల విజయకుమార్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నాల సంజీవ్, ప్రచార కార్యదర్శి మంద దయాకర్, కార్యదర్శులుగా బోయిని రమేష్, వేల్పుల సామ్యుల్, సహాయ కార్యదర్శి బొద్దుల శ్రీనివాస్, అధికార ప్రతినిధి జీడికంటి సుధాకర్, కోశాధికారి ఎలికట్టె నరసయ్య, కార్యవర్గ సభ్యులు తలారి నగేష్, భువనగిరి శేషుకుమార్లు ఎంపికయ్యారు. పదవి బాధ్యతలు



చేపట్టిన అధ్యక్షుడు రవీందర్, ఈ సందర్భంగా.. తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా నియమించిన డిజెఎఫ్ జాతీయ రాష్ట్ర నాయకులకు, తన ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన డిజెఎఫ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఏఈఓ లపై డిజిటల్ పని భారం తగదు





**– టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్**

మెదక్ ( ప్రజాజ్యోతి )

వ్యవసాయ విస్తరణ అధికారుల పై అదనంగా డిజిటల్ క్రాప్ సర్వే భారం తగదని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక టీఎన్జీవో భవన్లో వ్యవసాయ విస్తరణ అధికారుల సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. ఇదివరకే పంటల నమోదు కార్యక్రమం విస్తరణ అధికారులు విజయవంతంగా పూర్తి చేసి సాధారణ విధులు నిర్వర్తిస్తున్నా విస్తరణ అధికారులపై అదనంగా డిజిటల్ క్రాఫ్ సర్వే పేరుతో వేల ఎకరాల భూములను సర్వే చేస్తూ ప్రతి సర్వే నంబరు ప్రతి గుంట డిజిటల్ యాప్ లో రికార్డు అయ్యే విధంగా అప్లోడ్ చేయాలని ప్రభుత్వ ఆదేశాలు రావడంతో ఉద్యోగులు ఆందోళనకు గురవుతున్నారు ముఖ్యంగా మహిళ వ్యవసాయ విస్తరణ అధికారులు తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారని, ఇతర రాష్ట్రాలలో డిజిటల్ క్రాఫ్ సర్వే ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పజెప్పారాని పక్క రాష్ట్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులను నియమించారని అందుకు భిన్నంగా తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ విస్తరణ అధికారులపై అదనంగా పనిభారం మోపారని సత్వరమే ప్రభుత్వం విరమించుకోవాలని రాష్ట్ర నాయకులతో కలిసి వ్యవసాయ శాఖ మంత్రిని కలిసి విన్నవిస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అశోక్ రెడ్డి, ప్రశాంత్, టీఎన్జీవో జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పజలుద్దీన్, ఏఈఓ ఫోరమ్ బాధ్యులు మాధవి, సునీల్, జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులు అందరూ పాల్గొన్నారు.

# తెలంగాణ పోరుబిడ్డ,ఉద్యమ జీవి కొండా లక్ష్మణ్ బాపూజీ





**– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ (ప్రజాజ్యోతి )

మెదక్ పట్టణం లోని రామ్ దాస్ చౌరస్తా లో శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ109 వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదట చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ కొండ లక్ష్మణ్ బాపూజీ సమాజం పట్ల అంకితభావంతో, సేవా దృక్పథంతో, అన్ని వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన వ్యక్తి కొండ లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన తొలి, మలిదశ పోరుబిడ్డ కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. తెలంగాణ కోసం మంత్రి పదవికి రాజీనామా చేసిన నికార్సైన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలిపారు .తెలంగాణ సమాజం కోసం జీవించిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు తెలంగాణ కోసం, బహుజన వర్గాల హక్కులు, రాజ్యాధికారం కోసం పోరాడిన యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలిపారు. కొండా లక్ష్మణ్ బాపూజీ గారు ప్రజల అస్థిత్వం కోసం పోరాడారని అని కొనియాడారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి నాగరాజుగౌడ్ నాయకుల తదితరులు పాల్గొన్నారు.

# పత్తిసాగు పై రైతులకు శాస్త్రవేత్తలు సూచనలు

అల్లాదుర్గం సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి)





అల్లాదుర్గం ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టం వాటిల్లిన పత్తి పంటలను శాస్త్రవేత్తల బృందం, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ శుక్రవారం పరిశీలించారు. అల్లాదుర్గం మండల పరిధిలోని బహిరన్ దెబ్బ గ్రామంలో రైతుల వ్యవసాయ క్షేత్రాల్లో చెడిపోయిన పత్తి పంటలను వారు పరిశీలించారు. వివిధ రకాల సమస్యలను గుర్తించి వాటి నివారణ చర్యలను రైతులకు శాస్త్రవేత్తల బృందం తగు సలహాలు ఇచ్చారు. పంటలను ఎలా రక్షించుకోవాలో, రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ విజయకుమార్, శాస్త్రవేత్తలు ఫాతిమా, విజయ్, సరిత, మండల వ్యవసాయ అధికారి రాజేష్, కాంగ్రెస్ మండల నాయకులు ప్రభు, విస్తరణ అధికారులు నవీన్, విట్టల్ రావు, విష్ణు, అమృత రావు తదితరులున్నారు

# కేజీబీవీలలో శ్రమ దోపిడీని అరికట్టాలి

**–కౌన్సిలర్ హీరాలాల్ డిమాండ్**



మెదక్ (ప్రజాజ్యోతి )

తెలంగాణ రాష్ట్రంలోని కేజీబీవీ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు,సిబ్బంది యొక్క శ్రమ దోపిడిని అరికట్టాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ హీరాలాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేజీబీవి ఉపాధ్యాయులను రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా వేతనాలు చెల్లించి సర్వీసు రూల్స్ అమలు చేయాలని అదేవిధంగా ఆదర్శ పాఠశాలల్లో కొనసాగుతున్న గెస్ట్ ఫ్యాకల్టీ, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. 317 జీవో ద్వారా వచ్చిన ఉపాధ్యాయులను వారి యొక్క సొంత జిల్లాలకు పంపించి ఏర్పడ్డ ఖాళీల్లో మెదక్ జిల్లా నిరుద్యోగులకు అవకాశాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో చాంద్ పాషా, జిల్లా కౌన్సిలర్లు ఉమామహేశ్వర్,కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# చైర్మన్ యశ్వంత్ రెడ్డి పై దాడిని ఖండించిన బిఆర్ఎస్ నాయకులు



టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):

గురువారం రోజున చైర్మన్ పై జరిగిన దాడిని బి ఆర్ ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులపై దాడి చేయడం రాజ్యాంగానికి విరుద్ధం కాబట్టి ఇటువంటి దాడికి కారణమైన వారిని వెంటనే న్యాయపరంగా అరెస్టు చేయాలని ఇకనుంచి బిఆర్ఎస్ నాయకులను కార్యకర్తలను ఎటువంటి భయాందోళనకు గురిచేసిన ఊరుకునే ప్రసక్తి లేదు అని అన్నారు. చర్యకు ప్రతి చర్య అనేది సరైనది కాదు. దాడికి పాల్పడిన వారిపై హత్య కేసు నమోదు చేయాలని అన్నారు. మాకు పోలీస్ వ్యవస్థ మీద పూర్తి నమ్మకం ఉంది కాబట్టి పోలీస్ స్టేషన్ వరకు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు గురువారం రోజున జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన తెలియజేస్తు ర్యాలీగా వచ్చామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు భక్తుల వీరప్ప, చింత రవి మాజీ ఎంపిటిసి మోహన్, సత్యనారాయణ, బొబ్బిలి సుధాకర్ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రగా..ఏడుపాయలకు



పాపన్నపేట,సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి):
భవాని మాల ధరించి దీక్ష చేపట్టిన స్వాములు సుమారు 60 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేసి ఏడుపాయలకు శుక్రవారం చేరుకున్నారు.నారాయణఖేడ్ మండలం కొండాపూర్ మహారాజ్ ఆశ్రమం నుండి పదిమంది స్వాములు వనదుర్గమ్మ దర్శనానికి పాదయాత్రగా బయలుదేరారు.పాపన్నపేట మండలం బాచారం గ్రామానికి చేరుకోగానే భజరంగ్ దళ్ నాయకులు బొలకృష్ణ ఆధ్వర్యంలో స్వాములకు పండ్లను అందజేశారు.పాదయాత్రగా వారు వనదుర్గా క్షేత్రం చేరుకొని అమ్మవారిని దర్శించుకుని,ప్రత్యేక పూజలు చేశారు. దీవించమ్మా..వనదుర్గమ్మా తల్లి అని దీక్ష స్వాములు వేడుకున్నారు.

## నూతన మండల విద్యాధికారుల నియామకం పట్ల యాఖుఖీ హర్షం



.కౌడిపల్లి ప్రజా జ్యోతి సెప్టెంబర్27
విద్యా వ్యవస్థ మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం ప్రతి మండలానికి మండల విద్యాధికారులను నియమించడం పట్ల తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ హర్షం వ్యక్తం చేస్తుందని టీఎస్ యుటిఎఫ్ కౌడిపల్లి మండల ప్రధాన కార్యదర్శి శేషగిరిరావు అన్నారు. కౌడిపల్లి మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ బాల్ రాజ్ GHMగారిని టిఎస్ యుటిఎఫ్ కౌడిపల్లి మండల కమిటీ పక్షాన శాలువాతో సన్మానించడం జరిగింది. మండల విద్యా వ్యవస్థ మరింత అభివృద్ధి చెందడానికి కృషి చేయాలని ఈ సందర్భంగా విద్యాధికారిని గారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో TSUTF మెదక్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ SK.నాగుల్ మీరా,మండల బాధ్యులు గుండయ్య, సునీత,మహేష్ ,మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ సిబ్బందికి అవగాహన



అల్లాదుర్గం సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి)
అల్లాదుర్గం మిషన్ భగీరథ పథకం ద్వారా గ్రామాలకు తాగునీరు అందించే సిబ్బందికి శుక్రవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. మండల పరిధిలోని చేవెళ్ల గ్రామంలోని రైతు వేదికలో మిషన్ భగీరథ ద్వారా ఎలాంటి తాగునీటి సమస్య వచ్చిన ఎలా పరిష్కరించాలో సిబ్బందికి అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈ రఘునాథ్, గ్రామ కార్యదర్శి ఉదయ్ కుమార్, ట్రైనింగ్ సిబ్బంది శ్రీనివాస్, బాలరాజ్, మధు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా ను పర్యాటక కేంద్రం గా తయారు చేయాలి




-ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ (ప్రజాజ్యోతి )
స్థానిక మెదక్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హాజరైనారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా ను పర్యటక కేంద్రం గా తీర్చిదిద్దాలన్నారు. మెదక్ జిల్లా లో ఎన్నో పర్యాటక కేంద్రాలు ఉన్నాయన్నారు.పర్యాటక ప్రాముఖ్యత, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ, ఆర్థిక విలువల గురించి అంతర్జాతీయంగా ప్రజలకు అవగాహన కల్పించే దిశగా ఈ టూరిజం డేను నిర్వహిస్తారాన్నారు.నేడు ప్రపంచవ్యాప్తంగా పర్యాటక రంగం ఎంతో అభివృద్ధి చెందుతూ వస్తోంది. ఎన్నో అందమైన ప్రదేశాలు, చారిత్రాత్మక నిర్మాణాలు పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని, ప్రజలను ఆకర్షించేందుకు కొన్ని టూరిజం ఆర్గనైజేషన్స్ వివిధ రకాల పోటీలను కూడా నిర్వహిస్తున్నాయి. అందువల్లే అభివృద్ధి చెందుతున్న దేశాలకు టూరిజం ఎక్కువ ఆదాయం తెచ్చిపెడుతోందన్నారు. పర్యాటక దినోత్సవం సందర్భంగా జిల్లా పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీలలో విజేతలైన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధాన%శీ% చేశారు. పర్యాటక దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీని కలెక్టర్ ,అదికారులు తిలకించారు.ఫోటో గ్యాలరీ ఏర్పాటు చేసిన ఫోటోగ్రాఫర్లను సర్టిఫికెట్ మెమెంటో తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు జెడ్పిసి ఎల్లయ్య జిల్లా అటవీ అధికారి జో జో తదితరులు పాల్గొన్నారు.

## అవార్డులు..అందజేత



పాపన్నపేట,సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి):
సెప్టెంబర్ 27 ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఫోటోలకు ఫోటోగ్రఫీ పోటీలు నిర్వహించారు.ఈపోటీలలో పాపన్నపేటకు చెందిన పుర్ర శ్రీకాంత్ కు మెదక్ జిల్లా ఉత్తమ అవార్డు దక్కగా కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా ప్రశంస పత్రంతో పాటు మెమొంటోను అందుకున్నారు.జిల్లాస్థాయి ఫోటోగ్రాఫర్ల పోటీలు నిర్వహించగా జిల్లా వ్యాప్తంగా ఉన్న చారిత్రక స్థలాలు,పర్యటక కేంద్రాలు ఏకో టూరిజం అంశాలపై ప్రత్యేకమైన ఫోటోలు తీశారు.పుర్ర శ్రీకాంత్ ఏడుపాయల క్షేత్రం,లక్ష్మీనగర్ కమాన్ నుండి ఏడుపాయల వరకు 7 కిలోమీటర్లు క్షేత్రానికి వెళ్లే దారిలో ఏడు రోడ్డు మలుపులు ఏడు నది పాయలను ప్రత్యేకంగా ఆకర్షణీయమైన ఫోటోలు తీయడంతో ఉత్తమ అవార్డు దక్కింది.ద్వితీయ బహుమతి ఈశ్వర్,తృతీయ బహుమతి దర్శన్,నాల్గవ స్థానంలో ప్రతాప్ లు ఈఅవార్డులు అందుకున్నారు.కాగా 1980 నుండి ఐరాస,ప్రపంచ పర్యాటక సంస్థ ఇవేడుకలను నిర్వహిస్తుంది.

## జాతీయ రహదారిపై ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



కొల్చారం (ప్రజాజ్యోతి )
మండల కేంద్రమైన కొల్చారంలోని జాతీయ రహదారి 765 డి పై ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు చేపట్టారు. శుక్రవారం నాడు జాతీయ రహదారి డివైడర్ తో పాటు ఫుట్ పాత్ పై పేరుకు పోయిన పిచ్చి మొక్కలను గడ్డిని తొలగించి పోలీస్ స్టేషన్ నుంచి బస్టాండ్ వరకు పరిశుద్ధ పనులను నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి అంజయ్య మాట్లాడుతూ గ్రామంలో పరిశుద్ధ పనులు ఎప్పటికప్పుడు నిర్వహించడం జరుగుతుందని అన్నారు ప్రతిరోజు పారిశుద్ధ కార్మికులచే శుభ్రం చేయించడం జరుగుతుందన్నారు గ్రామం తో పాటు జాతీయ రహదారిపై కూడా పారిశుద్ధ పనులను చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతి శుక్రవారం డ్రైడే- ఫ్రైడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన కొండకింది పుష్పారెడ్డి

కూకట్ పల్లి, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి) :
కూకట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గా కొండకింది పుష్పా రెడ్డి, వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, డైరెక్టర్లు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, శేరి సతీష్ రెడ్డి, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, గోపిశెట్టి రాఘవేందర్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, సాదు ప్రతాపరెడ్డి, లక్ష్మయ్య, శ్రీకాంత్ పటేల్, పుల్లి శివ గౌడ్ , మధుమోహన్, మట్టే ప్రసన్నకుమార్, సత్యపాల్ రెడ్డి, పులి



యాదగిరి గౌడ్, రాజు ముదిరాజ్, సూరజ్ తివారి, రాజేందర్, అశోక్, కిట్టు, అస్లాం, అరుణ్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# రాజీ లేని పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి

- ఘనంగా నిర్వహించిన జహీరాబాద్ పద్మశాలి సంఘం





జహీరాబాద్, సెప్టెంబర్ 27( ప్రజా జ్యోతి న్యూస్ )

ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ తాలూకా వాకండి గ్రామంలో పోశెట్టి అక్కమ్మ దంపతులకు తేదీ 27/ 9 /1915లో జన్మించారు. వీరిది నిరుపేద కుటుంబం .(1) 1952 సంవత్సరంలో తొలిసారిగా ఆసిఫాబాద్ నియోజక వర్గం నుండి ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందారు.(2)1957 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతిగా ఎన్నికైనారు. (3) 1960లో దామోదరం సంజీవయ్య మంత్రివర్గంలో ఎక్సైజ్, చేనేత మరియు చిన్న తరహా పరిశ్రమల మంత్రిగా బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో కార్మిక సమాచార మంత్రిగా పనిచేశారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన చేనేత కార్మికుల కష్టాలను తొలగించేందుకు చేనేత సహకార సంఘంలను స్థాపించి వాటి బలోపేతానికి కృషి చేసినారు. 1969లో తెలంగాణ ఉద్యమము తీవ్ర రూపము దాల్చినప్పుడు తన మంత్రి పదవికి రాజీనామా చేసి తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు ఏ పదవిని స్వీకరించనని శపథం చేసినారు తెలంగాణ తొలి దశ మలిదశ పోరాటానికి స్ఫూర్తి ప్రదాత. జహీరాబాద్ మునిసిపల్ మాజీ కౌన్సిలర్ రాములు నేత మాట్లాడుతూ మలిదశ ఉద్యమంలో తన సొంత ఇల్లు జలదృశ్యమును టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావసమయంలో ఇచ్చినారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను మన మందరము ముందుకు తీసుకుని వెళ్లాలని అలాగే కొండా లక్ష్మణ్ బాపూజీ గారి జీవిత చరిత్రను పుస్తకాల్లో పొందుపరచాలని మరియు కొండా లక్ష్మణ్ బాపూజీ గారి పేరుతో రాష్ట్రంలో ఒక జిల్లాకు నామకరణం చేయాలని వారు కోరారు. ఇట్టి కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్దన్, కార్యదర్శికర్దాసు మనోహర్ ,కోశాధికారి గడ్డం నాందేవ్ ,ఒగ్గు విట్టల్ ,దోమల పందరి ,రాములు నేత ,బండారి సుదర్శన్ ,బండారి సుధీర్, సగ్గ%శీ%విటల్ , సగ్గ%శీ%శ్రీనివాస్ ,జట్ల శివకుమార్ , పెగడ శ్రీనివాస్ ,మరేల్లి వెంకటయ్య ,కోస్గిప్రభు ,గుండ్ల మల్లయ్య, కొప్పర లక్ష్మణ్ ,గాజుల రామలింగం, కర్దాస్ పవన్ కుమార్, మాడిశెట్టి జగదీష్, బిజెపి నాయకులు అప్పం శ్రవణ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసిన వారికి గుర్తింపు

-ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి....
-6 గ్యారంటీల అమలే ప్రభుత్వ లక్ష్యం....
-మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్ రెడ్డి
- కూకట్ పల్లి ఇంచార్జి బండి రమేష్..



కూకట్ పల్లి, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి) :

కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ డైరెక్టర్లు శుక్రవారం పదవి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పలు పదవులు లభించిన వారికి పట్నం సునీత మహేందర్ రెడ్డి అభినందించారు. అనంతరం పట్నం సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఏ పార్టీ కైనా కార్యకర్తలే ప్రధానమని పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేసిన వారికి కాంగ్రెస్ పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. పదవులు వచ్చిన వారు ఎంత ఎదిగిన ఒదిగి ఉండే నేపథ్యాన్ని అలవర్చుకొని ముందుకు సాగాలని తద్వారా వారి అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. పదవులు రాని వారు సైతం నిరాశకు గురి కావద్దని త్వరలోనే అర్హులైన నేతలకు పదవులు ఇప్పించడానికి తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పదవుల పొందిన వారికి అవకాశం ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిందని ఆ విషయాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు క్రింది స్థాయి ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో భాగంగా ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే అర్హులైన వారికి సబ్సిడీపై గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల లోపు ఉచితంగా కరెంటు ఇవ్వడం జరుగుతుందన్నారు. 5 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. త్వరలోనే మిగిలిన హామీలు సైతం ప్రభుత్వం పూర్తి చేయగలదని తెలిపారు. ప్రతి ఒక్కరూ పార్టీ పటిష్ఠత కోసం కృషిచేసి ప్రజలకు సేవలందించాలని సూచించారు. కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...



కూకట్ పల్లి, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి) :

ప్రతి ఒక్కరూ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ డివిజన్ ఇంద్రా నగర్ లో కంఫర్ట్ మినిస్ట్రీస్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు ప్రారంభించారు. అనంతరం వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద నివసించే ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.

# పుల్కల్ తహసీల్దార్ కార్యాలయలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



పుల్కల్ మండల్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 27:

పుల్కల్ మండల కేంద్రంలో ఘనంగా స్వరాష్ట్ర సాధనకై స్వాతంత్ర సమర యోధుడు నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం ప్రత్యేక తెలంగాణ కోసం ఇలా మూడు దశల ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించరని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ, డ్యూపుటీ తహసీల్దార్, రికార్డు అసిస్టెంట్ నారాయణ సీనియర్ అసిస్టెంట్ గిర్ధవర్ దావూద్, నర్సిములు, మహేశ్వరీ వంశీ నారాయణ, రాజు ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కబ్జాదారుల నుండి నవజీవన్ నగర్ పార్క్ స్థలాన్ని రక్షించాలి

-సీపీఎం పార్టీ బాలానగర్ మండల కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్




బాలానగర్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి) :

కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ మండల రెవెన్యూ పరిధిలో నవజీవన్ నగర్ లో దాదాపు రూ.7 కోట్ల విలువ గల జీహెచ్ఎంసీ పార్కును కాజేసేందుకు కొంతమంది కుట్ర చేస్తున్నారని సీపీఎం పార్టీ బాలానగర్ మండల కమిటీ ఆరోపించింది. డివిజన్ పరిధిలోని బాలానగర్ మండల రెవెన్యూ పరిధిలోని 69వ సర్వేనెంబర్ ప్రకారం 11 గుంటల ప్రభుత్వ భూమిలో గతంలో ఈ పార్కును ఏర్పాటు చేశారు. అధికారులు ఇక్కడ సుమారు 10 వందల మందికి పైగా కుటుంబాలు నివసిస్తూ ఉండడంతో వారికి ఉపయోగపడే విధంగా ఈ పార్కును జీహెచ్ఎంసీ అధికారులు కెటాయించినటు తెలిపారు. మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేసిన ఈ పార్క్ ను కబ్జాదారుల బారిన పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అదే విధంగా ఈ పార్క్ లో మౌలిక సదుపాయాలు మరియు మొక్కలు, గార్డెన్ లను పెంచాలని అన్నారు . ప్రభుత్వ భూములను కాపాడుకుంటూ ప్రజలకు ఉపయోగపడే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ బాలానగర్ శాఖ కార్యదర్శి పి. శంకర్, సభ్యులు జి. జగన్, జి. సుగుణ లు పాల్గొన్నారు.

# హయత్ నగర్ లో ఘనంగా చార్మింగ్ బ్యూటీ హబ్ ప్రారంభోత్సవం




అబ్దుల్లాపూర్ మెట్ సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)

హయత్ నగర్ లోని ప్రగతి నగర్ కాలనీ రోడ్ నెంబర్ వన్ ఏ లో నూతనంగా చార్మింగ్ బ్యూటీ హబ్ అండ్ ట్రైనింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిగ్ బాస్ ఫేమ్ అశ్విని శ్రీ, చార్మింగ్ బ్యూటీ హబ్ నిర్వాహకురాలు డి.కవిత తో కలసి జ్యోతి ప్రజ్వలన గావించి చార్మింగ్ న్యూ లగ్జరీ సెలూన్ ను ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా అశ్విని శ్రీ మాట్లాడుతూ చార్మింగ్ బ్యూటీ హబ్ ఈ ప్రాంతంలో నెలకొల్పడం అభినందనీయమని, కస్టమర్లకు నాణ్యమైన సేవలను అందించి దినదినాభివృద్ధి చెందాలని ఆమె ఆకాంక్షించారు.

# శ్రీనివాస్ యాదవ్ మృతిదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు

-బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి తలకొండపల్లి మాజీ ఎంపీపీ సీఎల్



(ప్రజా జ్యోతి సెప్టెంబర్27/ తలకొండపల్లి)

తలకొండపల్లి మండల పరిధి వీరన్నపల్లి గ్రామానికి చెందిన బెక్కరి గోవర్ధన్ రెడ్డి కుమారుడు సుప్రీత్ రెడ్డి గురువారం సాయంత్రం బావి సంపులో పడి మృతి చెందాడు విషయం తెలిసుకున్న లి తలకొండపల్లి మాజీ ఎంపీపీ బీఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ సుప్రీత్ రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు ఈ సందర్భంగా ఆయన మనో ధైర్యం ఇస్తూ మీకు ఏ ఇబ్బంది ఉన్ననా వంతు సహకారం వెల్లవేలగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు నాగమణి లింగం గౌడ్,బోస్ వెంకటయ్య,రఘుపతి రెడ్డి, మండల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ తొలిదశ ఉద్యమ కారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

-కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు.

కూకట్ పల్లి, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి) :

శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ ప్రాంతంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం దగ్గర స్వాతంత్ర సమర యోధుడు, రాజకీయవేత్త తెలంగాణ తొలిదశ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి కొండా లక్ష్మణ్ బాపూజీకి వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ బడుగు, బలహీన వర్గాల కోసం తన జీవితాంతం పోరాటం చేశాడని గుర్తు చేశారు. అలాగే తెలంగాణ కోసం తను ఎనలేని పోరాటం చేశారని, పదవియా ప్రాంతమా అని ఎంచుకోవలసి వచ్చినప్పుడు తెలంగాణ వైపే నిలుచోని తన పదవిని సైతం వదులుకున్నారని, తెలంగాణ ఉద్యమానికి తన జీవితం త్యాగం చేసిన త్యాగశీలి అని కొని ఆడారు. భావితరాలు వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి




సతీష్ రావు, నిమ్మల సంతోష్ రావు, జగదీష్ గౌడ్, వేముల ఆంజనేయులు, పర్వతాల సతీష్ కుమార్, కొండలరావు, ప్రవీణ్, విక్రమ్, రమేష్ రావు, రమణారెడ్డి, రవీందర్ రావు, సాయి, బాబు, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, జగన్, హరీష్, రవి, రాము, ఎల్లేష్, రవి, మాధవి రెడ్డి, లక్ష్మీకాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



-నిరంకుశ నిజాం కు వ్యతిరేకంగా ఉద్యమం నాయకులలో ప్రముఖుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ

-జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి , సెప్టెంబర్ 27 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

తెలంగాణ అస్తిత్వాన్ని చాటేందుకు బాపూజీ నడిపిన రాజీలేని పోరాటాలు, తెలంగాణ సోయి కలిగిన స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణా ఉద్యమనేత కొండా లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి ని పురస్కరించుకొని శుక్రవారం సంగారెడ్డి పట్టణం లోని ఎఫ్ ఆర్ ఎస్ పక్కన ఏర్పాటు చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ , మాధురి, పట్టణ పురపాలక సంఘం చైర్మన్ విజయలక్ష్మి లు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణవాది, స్వాతంత్ర్య పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109 జయంతి వేడుకను వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ నిరంకుశ నిజాం కు వ్యతిరేకంగా ఉద్యమం నాయకులలో ప్రముఖుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని కలెక్టర్ అన్నారు. రాష్ట్ర చేనేత సహకార రంగానికి విశేష కృషి చేసిన కృషివలుడు, పౌర హక్కుల పై తీవ్ర నిర్బంధం కొనసాగుతున్న రోజులలో తానే సిటిజన్ ప్రొటెక్షన్ కమిటీని ఏర్పాటు చేసి ప్రజా చైతన్య కార్యక్రమాలు రూపొందించారని తెలిపారు. 1969 లో తెలంగాణ రాష్ట్రం కోసం తొలి దశ తెలంగాణ ఉద్యమానికి అండగా నిలిచారని అన్నారు సామాజిక న్యాయం, క్రమశిక్షణ , దీక్ష, దృఢసంకల్పం కలిగిన వ్యక్తి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని అందరికి ఆదర్శనీయులన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి





అండగా దీక్షను చేయడమే కాకుండా తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసి ఉద్యమానికి అండగా నిలిచిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేసుకున్నారు.వారి ఆశయ సాధనలో అధికారులు ప్రజాసేవలో ప్రజా సమస్యలు త్వరతగతిన పరిష్కరించాలని అధికారులను కోరారు. అనంతరం ఓల్డ్ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన జయంతి కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ సీఈఓ జానకి రెడ్డి,వెనుకబడిన తరగతుల జిల్లా అధికారి జగదీష్ జ్యోతి ప్రజ్వలన చేసి , కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ గారు తెలంగాణ రాష్ట్రా సాధన కొరకు చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు జి పండరి, హరిహర కిషన్, జి సత్యనారాయణ, ఎం మల్లేశం, టి అశోక్, వివిధ సంఘాల నాయకులు, వసతి గృహ సంక్షేమ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి డిసిఎంఎస్ కృషి

**-డి సి ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు మల్కాపురం శివకుమార్**

**సంగారెడ్డి, సెప్టెంబర్ 27 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ మహాజన సభ సమావేశం శుక్రవారం ఉదయం సంగారెడ్డి పట్టణం లోని పాత కలెక్టరేటు కాంప్లెక్స్ లో మెదక్ డీసీఎంఎస్ మహాజన సభ సమావేశము డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశమునకు ఉమ్మడి మెదక్ జిల్లాలోని సహకార సంఘముల అధ్యక్షులు, డీసీసీబీ ఉపాధ్యక్షులు పట్నం మాణిక్యం,డీసీఎంఎస్ ఉపాధ్యక్షులు అరిగె రమేష్ కుమార్ , మార్కుఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి , శ్రీ. శివ ప్రసాద్ జిల్లా వ్యవసాయ అధికారి సంగారెడ్డి జిల్లా ,డీసీసీబీ సీఈఓ శ్రీ. శ్రీనివాస్ ,డీసీఎంఎస్ డైరెక్టర్లు, డీసీసీబీ డైరెక్టర్లు, డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ ఆంజనేయులు తదితరులు హాజరైనారు. ఈ యొక్క కార్యక్రమంలో మల్కాపురం శివకుమార్ మాట్లాడుతూ బిరైతు సంక్షేమానికి డిసిఎంఎస్ కృషి మరియు మహాజన సభ సమావేశపు అజెండా అంశముల తీర్మానములు




తీసుకున్న చర్యలు డీసీఎంఎస్ మహాజన సభ ఏకగ్రీవంగా ఆమోదించి తీర్మానించనైనది. సభ్యులు డీసీఎంఎస్ వ్యాపార అభివృద్ధి కి వారి అమూల్యమైన సలహాలు, సూచనలు ఇచ్చారు.

# ప్రకృతిని ఆరాధిస్తూ.. పుడమి తల్లి గొప్పదనాన్ని కీర్తిస్తూ

**-షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**

**-ఎన్ఎస్ యూఐ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు**

**-పెద్ద ఎత్తున హాజరైన మహిళలు విద్యార్థినిలు**

**-బతుకమ్మ ఆటపాటల్లో ఎమ్మెల్యే శంకర్**

**నందిగామ, సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి):**

ప్రకృతిని ఆరాధిస్తూ.. పుడమి తల్లి గొప్పదనాన్ని కీర్తిస్తూ మురిసిపోయే క్షణాలకు వేదిక. తెలంగాణ అస్తిత్వానికి.. సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా భావించే బతుకమ్మ పండుగ అనీ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ పట్టణంలో బుగ్గారెడ్డి గార్డెన్లో ఎన్ఎస్ యూఐ, యూత్ కాంగ్రెస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలకు పెద్ద ఎత్తున మహిళలు విద్యార్థినిలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మోహన్ ముదిరాజ్, కేశంపేట్ మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి, మహిళ




నాయకురాలు రమాదేవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే శంకర్ మహిళా సోదరీమణులతో బతుకమ్మ ఆటపాటల్లో పాలుపంచుకున్నారు. మహిళలతో కలిసి బతుకమ్మ వేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకురాలు నాగమణి, వర్ష లక్ష్మణ్ గౌడ్, రమాదేవి,యూత్ కాంగ్రెస్ నాయకులు సోలిపూర్ రాజేష్ గౌడ్, సాయి వంశీ, అర్జున్, నవీన్, ప్రదీప్,నరేందర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మెడ్ ల్యాబ్ డియాగ్నోస్టిక్ ప్రారంభోత్సవం

**-నాణ్యమైన మెరుగైన సేవాలు ప్రజలకందించాలి**

**-కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ భీమ్ భరత్**

**-అత్యాధునిక, అడ్వాన్స్ పరికరాలతో అనుభవజ్ఞులైన వైద్య బృందం**

**-యెన్కెపల్లి డాక్టర్ దాయనంద్ అల్లం**

**మొయినబాద్ సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)**




ప్రజలకు మెరుగైన వైద్య సేవాలు అందించి జనాదరణ పొందాలని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో యెన్కెపల్లి గ్రామస్తులు డాక్టర్ అల్లం దయానంద్ అత్యధిక అడ్వాన్స్ పరికరాలతో అనుభవజ్ఞులైన వైద్య బృందంచే మెడ్ ల్యాబ్ దయాగ్నోస్టిక్ స్కానింగ్ సెంటర్ ని ఏర్పాటు చేసి ప్రారంభించారు.. కార్యక్రమానికి పామన భీమ్ భరత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రానికి అందుబాటులో అత్యవసర మెరుగైన సేవలకు సరైన వ్యాధి నిర్ధారణ ల్యాబ్ లేనందున స్థానికులు నగరానికి వెళ్లే అవసరం ఏర్పడేదని, నేడు మేడ్ ల్యాబ్ దయాగ్నోస్టిక్ స్కానింగ్ సెంటర్ ద్వారా తక్కువ ఖర్చులతో ప్రజలకు అందుబాటులో అత్యధిక పరికరాలతో స్థానికులకు సేవలు అందించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ల్యాబ్ వ్యవస్థాపకులు డాక్టర్ దయానంద అల్లం మాట్లాడుతూ అన్ని వ్యాధులకు మరియు వివిధ రకాల రక్త పరీక్షలు,తక్కువ ధరలతో ప్యాకేజీలు, అత్యాధునికమైన డిసి -70 అల్ట్రాసౌండ్ స్కానింగ్ ,మరియు డిజిటల్ ఎక్సరేలు అనుభవజ్ఞులై సీనియర్ వైద్యులచే 5నిమిషాలలో రిపోర్ట్ విశ్లేషణ అందిస్తున్నామని తెలిపారు. కావున మండల ప్రజలు తమ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వై. మహేశ్వర్ రెడ్డి. కన్సల్ట్ రేడియాలజిస్ట్ డాక్టర్ శేఖర్ రెడ్డి, అల్లం రామచందర్ గౌడ్, డాక్టర్ అల్లం సాయికిరణ్ గౌడ్ . అల్లం తేజ అల్లం శ్రీకాంత్ గౌడ్.స్థానిక నాయకులు ల్యాబ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వికసించిన బ్రహ్మ కమలాలు భక్తి శ్రద్ధలు పూజలు

**కల్హేర్ 27 సెప్టెంబర్ ప్రజాజ్యోతి**



సంగారెడ్డి జిల లోని కల్హేర్ మండల కేంద్రంలోని రెండు వేర్వేరు గృహల్లో రాత్రి బ్రహ్మ కమలాల వికసించాయి. శెట్టి పద్మవతీ మ్యాసగోని రఘుల్ గౌడ్ వారి ఇంటి పెరట్లో అరుదైన బ్రహ్మ కమలాలు విరబూసాయి. దాంతో భక్తి పరమసు యజమానులు బ్రహ్మ కమలాలకు ప్రత్యేక శ్రద్ధా తోపూజలు నిర్వహించారు. పూజైన భరమ్మకంలా శివలింగానికి ఆ పుష్పాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఇరుగుపొరుగువారు కూడా వచ్చి పుష్పాలను దర్శించుకున్నారు అందర్ భక్తి శ్రద్ధా లాతో ఉత్తేజ్ లేన రు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ టూరిజం దినోత్సవ వేడుకలు




**అబ్దుల్లాపూర్ మెట్ సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)**

ఆధునిక సమాజంలో పర్యాటక రంగానికి ప్రాముఖ్యత పెరుగుతుందని ఉపాధి అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరం వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.చందన అన్నారు. శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో యువ టూరిజం క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ జహీదా బేగం ఆధ్వర్యంలో వరల్డ్ టూరిజం డేను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ చందన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సాంస్కృతిక పర్యాటక ప్రదేశాలను కాపాడుకోవాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇంతియాజుద్దీన్ ఫారుకి, శ్రీదేవి, నరసింహులు, నరేందర్ రెడ్డి, డాక్టర్ శ్రీహరి రెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వాహనాలను తనిఖీ చేసిన ఎస్సై నారాయణ

**సంగారెడ్డి సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)**

రాయికోడ్ మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక ఎస్సై నారాయణ వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనాలకు సంబంధించిన సరైన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు. వాహనదారులు మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని, మైనర్లకు వాహనాలను ఇవ్వరాదని చెప్పారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లను ధరించాలని సూచించారు. రాష్ట్రంలో గంజాయి, గుట్కా మాదకద్రవ్యాలు నిషేధంలో ఉన్నాయి కాబట్టి ఎవరైనా అక్రమంగా సప్లై చేసినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# నూతన మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్ధన్ కు సన్మానం



**చేవెళ్ల సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్ గా ఎన్నికైన ఎం జనార్ధన్ ను చేవెళ్ల మున్నూరు కాపు సంఘం నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతుల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం,నరేష్,దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్య కారకాలను ఉత్పన్నం చేసే ప్లాస్టిక్ ను నిషేధిద్దాం

- ఎంపీడీఓ నరేందర్ రెడ్డి
- వెంకటేష్ శేఖర్ మామ ఫౌండేషన్ సౌజన్యం.. స్టీల్ పాత్రలు అందజేత
- ప్లాస్టిక్ నియంత్రణకై ఫౌండేషన్ కృషి అభినందనీయం



**యాచారం, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):**

కాలుష్య కారకాలను ఉత్పన్నం చేసే ప్లాస్టిక్ నిషేధానికి ఆంగోత్ వెంకటేష్, శేఖర్ మామ ఫౌండేషన్ కృషి చేయడం అభినందనీయమని ఎంపీడీవో నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆంగోత్ వెంకటేష్, శేఖర్ మామ ఫౌండేషన్ సంయుక్త సౌజన్యంతో గ్రామపంచాయతీలకు గాను ఎంపీడీవో నరేందర్ రెడ్డికి (స్టీల్ బ్యాంక్) స్టీల్ పాత్రలైన 50 ప్లేట్లు, 50 గ్లాసులు, 10 బకెట్లు, 10 బేషన్లు, 10 డోంగలు ఫౌండేషన్ నిర్వాహకులు అందజేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ.. పర్యావరణానికి ప్రమాదంగా పరిణమించిన ప్లాస్టిక్ వాడక నియంత్రణకు ఫౌండేషన్ తనవంతుగా స్వచ్ఛందంగా ముందుకు రావడం హర్షించదగ్గ పరిణామం అన్నారు. సామూహికంగా నిర్వహించుకునే శుభకార్యాలతో పాటు ఇతర అన్ని కార్యాలకు ప్లాస్టిక్ వాడకం పెరిగిపోతున్న నేపథ్యంలో ప్లాస్టిక్ వద్దు - స్టీల్ ముద్దు అన్న నినాదంతో స్టీల్ పాత్రల వినియోగాన్ని పెంపొందించడం అభినందనీయమన్నారు. ప్లాస్టిక్ గ్లాసులు, ప్లేట్లు ఇతర ప్లాసిక్ అన్ని వస్తువులు కాలుష్య భూతాన్ని పెంచుతాయని వాటికి బదులుగా స్టీల్ పాత్రలను అందుబాటులోకి తెచ్చేలా ఫౌండేషన్ భాగస్వామ్యం వహించడం సంతోషమన్నారు. అనంతరం స్టీల్ పాత్రలు అందజేసిన ఫౌండేషన్ నిర్వాహకులను ఎంపీడీఓ సన్మానించారు. కార్యక్రమంలో సూపరిండెంట్ శైలజ, ఆయా గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ దేవతల ఆశీస్సులు ఉంటేనే పజలు సుభిక్షంగా ఉంటారు





**-ఎమ్మెల్యే మాతృమూర్తి జనంపల్లి శశికళారెడ్డి**

**రాజాపూర్ సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి ):**

గ్రామ దేవతల ఆశీస్సులు ఉంటేనే గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉంటారని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాతృమూర్తి జనంపల్లి శశికళా రెడ్డి అన్నారు. శుక్రవారం రాజాపూర్ మండలంలోని గుండ్ల పొట్లపల్లి గ్రామంలో గల భూ లక్ష్మమ్మ ఆలయంలో తాగునీటి ట్యాంకు ఏర్పాటు కోసం భూమి పూజ చేశారు. ఆలయానికి వచ్చే భక్తుల కోసం తాగునీటి వసతిని కల్పించేందుకు ముందుకు వచ్చిన నాగారం రాజేశ్వర్ రెడ్డి, నాగారం రాజశేఖర్ రెడ్డిలను ఆమె అభినందించారు. ఆలయ ఆవరణలో బోరు వేయడంతో పాటు ట్యాంకును ఏర్పాటు చేసేందుకు ముందుకు రావడం పట్ల వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూర్వకాలం నుంచి ప్రతి గ్రామంలో గ్రామ దేవతలకు ఒక ప్రత్యేక స్థానం ఉందన్నా రు. గ్రామ దేవతల విగ్రహాలను ప్రతిష్ఠించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. గ్రామానికి ఎలాంటి అరిష్టం జరుగకుండా, ప్రజలు ఆరోగ్యంగా, సు:ఖ సంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని గ్రామ దేవతకు మొక్కులు చెల్లించుకోవడంతో అంతా మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకట నాయక్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ నాయక్, శంకరయ్య పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు ఉన్నారు.

# నార్సింగి లో మాంగళ్య షాపింగ్ మాల్ ప్రారంభం





**-సందడి చేసిన సినీనటి సంయుక్త మీనన్..**

**హైదరాబాద్:**

హైదరాబాదు నగరంలోని నార్సింగి లో మాంగళ్య షాపింగ్ మాల్ 21వ స్టోర్ ను సినీ నటి సంయుక్త మీనన్ శుక్రవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నటి సంయుక్త మినన్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో అధునాతన కలెక్షన్స్ తో నిత్య నూతన వెరైటీ లతో అతిపెద్ద షాపింగ్ మాల్ గా మాంగళ్య అవతరించిందని అన్నారు. ఈ స్టోర్ ను నార్సింగి లో తను ప్రారంభించడం ఆనందంగా ఉందని చెప్పారు. పట్టు, ఫ్యాన్సీ,కంచి,ధర్మవరం, ఉప్పాడ పట్టు చీరలతో పాటు, అధునాతన కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయని అన్నారు. కిడ్స్, ఎత్నిక్ వెర్ మెన్స్ అండ్ ఉమెన్స్ వివాహాది శుభకార్యములకు ధరించే ప్రత్యేక వస్త్ర ప్రపంచం మాంగళ్య షాపింగ్ మాల్ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంయుక్త మీనన్ షాపింగ్ మాల్ లోని పట్టు, ఫాన్సీ సెక్షన్లు ఎత్నిక్ వెర్ లేడీస్ జెంట్స్ కిడ్స్ వెర్ అంతా కలియతిరిగి సందడి చేసారు. ఈ ప్రాంత వాసులు దసరా షాపింగ్ మాంగళ్య లో చేయాలని అన్నారు. షాపింగ్ మాల్ డైరెక్టర్లు పి. ఎన్. మూర్తి, కాసం నమశ్శివాయ, కాసం మల్లికార్జున్, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్, పుల్లూరు అరుణ్ కుమార్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో గత 12 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ఇప్పటివరకు 21 స్టోర్ లు ప్రారంభించాం అని అన్నారు. ఈ ఆదివారం రోజు హైదరాబాద్ నగరంలో మణికొండ లో ప్రారంభించబోతున్నాం, త్వరలో కర్ణాటక రాష్ట్రంలో కూడా మా స్టోర్లను విస్తరించబోతున్నాంఅని చెప్పారు. మా వస్త్రాలను ఎల్లప్పుడూ ఆదరిస్తున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు కృతజ్ఞతలు అని పేర్కొన్నారు. అధునాతన ఫ్యాషన్ డిజైన్లను అందించడానికి ప్రధాన కారణం మా సొంత మగ్గాలపై తయారు చేయడంతో వినియోగదారులకు తక్కువ రేటుకే నాణ్యమైన వస్త్రాలను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసం ఫణి, కాసం సాయి కృష్ణ, కాసం ధీరజ్, డాక్టర్ కాసం ప్రీతం, తొడుపునూరి అరుణ్ కుమార్, కార్తీక్, విశాల్, వరుణ్ పాల్గొన్నారు. తొలుత అందాల తార సినీనటి సంయుక్త మీనన్ ను చూడడానికి ఉదయం నుండి అభిమానులు, పరిసర ప్రాంత యువతి, యువకులు బారులు తీరారు. యువతి యువకుల కేరింతలతో షాపింగ్ మాల్ ప్రాంతంలో పండగ వాతావరణం నెలకొంది. ముందుగా సంయుక్త మీనన్ అభిమానులను చూసి సందడి చేసింది.



# తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంట్లో దొంగలు పడ్డారు

ఉప్పల్ 27( ప్రజా జ్యోతి ప్రతినిధి)

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంట్లో దొంగతనం జరగడం కలకలం రేపింది. ఆయన విదేశీ పర్యటనలో ఉన్న క్రమంలో దొంగలు ఆయన ఇంటికి కన్నం వేశారు. చోరీ చేసిన దొంగలను పశ్చిమ్‌బెంగాల్ పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే పశ్చిమ్‌బెంగాల్ లోని ఖరగ్‌పూర్ రైల్వేస్టేషన్‌లో ఏడో నంబర్ ప్లాట్‌ఫాంపై జీఆర్పీ పోలీసుల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఇద్దరు వ్యక్తులు అనుమా నాస్పదంగా కనిపించారు. వారిని వెంటనే పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా తాము దొంగలమని ఒప్పుకు న్నారు. తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నివాసంలో దొంగతనం చేసినట్లు తెలిపారు.నిందితులు బిహార్‌కు చెందిన రోషన్‌కుమార్ మండల్, ఉదయ్‌కుమార్ ఠాకూర్‌గా పోలీసులు గుర్తించారు. వారి వద్ద బంగారు, వెండి ఆభరణాలతో పాటు నగదు



స్వాధీనం చేసుకున్నామని ఖరగ్ పూర్ జీఆర్పీఎస్పీ దేబశ్రీ సన్యాల్ తెలిపారు. ఈ విషయంపై తెలంగాణ పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు వెల్లడించారు.

# నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంఈఓకు సన్మానం

-టీఎస్ యుటిఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో సన్మానం
-పాఠశాలలల్లో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధికి కృషి



యాచారం, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):

గున్గల్ ప్రధానోపాధ్యాయులు నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన మండల విద్యాధికారి పాండురంగారెడ్డిని సన్మానించారు. టీఎస్ యుటిఎఫ్ మండల కమిటీ అధ్యక్షులు పి అంజయ్య ఆధ్వర్యంలో ఆ ఉపాధ్యాయులు శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ వద్ద పాండురంగారెడ్డిని కలిసి శాలువాతో సత్కరించి సన్మానించారు. ఆయా పాఠశాలల్లో నెలకొన్న సమస్యల్ని పరిష్కరించి పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని అంజయ్య ఎంఈఓ దృష్టికి తీసుకెళ్లారు. ఏ సమస్యలు ఉన్నా సమస్యలపై దృష్టి సారించి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు న్యాయం చేసేలా కృషి చేయడంతో పాటు అన్ని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతోపాటు పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తామని ఎంఈఓ అన్నారు. ప్రధాన కార్యదర్శి ఏ ధనరాజ్, మండల కార్యదర్శులు టి యాదయ్య, పి. లక్ష్మయ్య, కే జగదీష్, కె రమేష్, బీవీ సంజయ్ ఎంఈఓను సన్మానించిన వారిలో ఉన్నారు.

# మొదటి రిటైల్ అవుట్‌లెట్‌ను ప్రారంభించిన కామధేను పెయింట్స్

-త్వరలో 50 స్టోర్లు ప్రారంభిస్తామని ఎండీ సౌరభ్ అగర్వాల్ వెల్లడి

ఘట్కేసర్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి) :

హై-క్వాలిటీ పెయింట్స్, ఎమల్షన్ల తయారీలో అగ్రగామి అయిన కామధేను పెయింట్స్ శుక్రవారం గురుగ్రామ్‌లో తన మొదటి కామధేను ఈ-నెక్స్టా షాపీ రిటైల్ అవుట్‌లెట్ ని సిఎండి సతీష్ అగర్వాల్ చేతుల మీదుగా ప్రారంభించిందని ఆ సంస్థ ప్రతినిధులు నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ సౌరభ్ అగర్వాల్ మాట్లాడుతూ ఈ కొత్త రిటైల్ అవుట్‌లెట్ తమ వృద్ధి ప్రయాణంలో ఒక ముఖ్యమైన దశను సూచిస్తుందని అన్నారు. తాము కస్టమర్‌లకు అందుబాటులో ఉండే ఖర్చుతో సాధ్యమైనంత ఉత్తమమైన ఉత్పత్తులను, సేవలను అందించడానికి కట్టుబడి ఉన్నామన్నారు. ఆవిష్కరణ, నాణ్యత, కస్టమర్ సంతృప్తిపై తమ దృష్టి, తదుపరి దశ వృద్ధిని కొనసాగించగలదని విశ్వసిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సచిన్ అగర్వాల్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ రాజ్ కుమార్ శ్రీవాస్తవ, కంపెనీ సిఎఫ్ఓ వినీత్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ లో నిజాం కు రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన కొండా లక్ష్మణ్

ఉప్పల్ 27 ( ప్రజా జ్యోతి ప్రతినిధి)

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలను ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వేదికగా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్ కృష్ణయ్య , మాజీ ఎంపీ, జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు హాజరు కావడం జరిగింది. ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ మూడు తరాల ఉద్యమ నాయకుడు అని ఆయన ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా, మంత్రిగా, డిప్యూటీ స్పీకర్ గా పనిచేశారని సామాజిక తెలంగాణ ఏర్పాటు లక్ష్యంగా మంత్రి పదవికి రాజీనామా చేసిన మొట్టమొదటి తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, ఉస్మానియా యూనివర్సిటీలో తెలంగాణ ఉద్యమంలో జరిగిన అనేక సభలకు కొండా లక్ష్మణ్ బాపూజీ హాజరయ్యారని, 97 సంవత్సరాల వయసులో కూడా కొండా లక్ష్మణ్ బాపూజీ ఎముకలు కొరికే చలిలో ఢిల్లీ జంతర్మంతర్ దగ్గర ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం దీక్ష చేశారని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమ నిర్వాహకులు ఎనుగంటి రాజు నేత మాట్లాడుతూ రాబోయేది బీసీల రాజ్యమే అని గత 75 సంవత్సరాల కాలంలో ఉమ్మడి ఆంధ్రాలో మరియు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఒక్క



బీసీ ముఖ్యమంత్రి కూడా కాలేదని, తెలంగాణ జాతిపిత అయినటువంటి కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను సాధించడం కోసం, ఆయన కన్న కలలు సామాజిక తెలంగాణ ఏర్పాటు కోసం రాబోయే రోజుల్లో పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ చైర్మన్ రాజు నేత, ఓయూ జేఏసీ నాయకులు రాము, విక్రం, నాగరాజు, మహేష్ మధు మరియు బీసీ సంఘం నాయకులు బొమ్మ నరేందర్, గుజ శ్రీకాంత్, అనురాధ, హరినాథ్, చాణిక్య, మధు, శ్రీకాంత్ తదితరులు హాజరయ్యారు.

# బాలుడిపై కుక్కదాడి

- రోడ్డుపై నడుచుకుంటూ వెళ్లాలంటే భయపడుతున్న జనం
- అధికారులు చర్యలు తీసుకొని కుక్కల బెడదను నివారించాలి

చేవెళ్ల సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి):



చేవెళ్ల పట్టణ కేంద్రంలో కుక్కలు గుంపులు గుంపులుగా స్వైరవిహారం చేస్తూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. మనుషులు కనిపిస్తే చాలు ఎక్కడపడితే అక్కడ కందలు పీకేస్తున్నాయి. కుక్కల స్వైరవిహారంతో ఇంటి నుంచి పిల్లలను ఒంటరిగా పంపించాలంటే తల్లిదండ్రులు భయపడుతున్నారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలో గుండం చౌరస్తా వద్ద పట్టపగలు సూరత్ సింగ్ 15 ఏళ్ల బాలునిపై దాడి చేసి గాయపరిచింది. ఇది గమనించిన ఇబ్రహీంపట్నం శ్రీకాంత్, కిరణ్ ఆ బాలుని చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆ ఘటన జరిగిన కొద్దిసేపటి తర్వాత శంకర్ నాథ్ అనే వ్యక్తిని కూడా కుక్క కరిచి గాయం చేసింది. రోడ్లపై ప్రజలు నడవాలంటే భయాందోళనకు గురవుతున్నారు. సంబంధిత శాఖ అధికారులు కుక్కల బెడదను తగ్గించాలని వాటికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేస్తే సమస్య కొద్ది మేర అయిన తగ్గుతుందని స్థానిక ప్రజలు అంటున్నారు.

# పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం




సంగారెడ్డి సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి)

రాయికోడ్ మండల కేంద్రం ఐకెపి కార్యాలయంలో శుక్రవారం పౌష్టికాహారం పై బాలింతలకు, గర్భిణీలకు, తల్లులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పోషక విలువలతో కలిగిన ఆకుకూరలు, కూరగాయలు వంటి పదార్థాలు ఉండాలన్నారు. సహజసిద్ధమైన ఆకుకూరలు తీసుకోవడం ద్వారా రక్తహీనతను నివారించవచ్చని చెప్పారు. బయట దొరికే జంక్ ఫుడ్స్ కాకుండా ఇంట్లో తయారు చేసే ఆహార పదార్థాలని పిల్లలకు ఇవ్వడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుకోని, సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పాటించాలని పలు సూచనలు తెలిపారు. ప్రతి అంగన్వాడి సెంటర్లలో పోషక విలువలు, పౌష్టికాహారంపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని అంగన్వాడి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ టి. అంజమ్మ, డి ఆర్ డి ఏ శ్రీనివాస్, ఎంపీడీవో షరీఫ్, ఏపీవో రమేష్, సుప్రవైజర్ విజయలక్ష్మి, అంగన్వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# బాపూజీ కాంస్య విగ్రహాన్ని సెక్రటేరియట్ లో ఏర్పాటు చేయాలి

-పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొద్దుల వెంకటగిరి ప్రసాద్ డిమాండ్




శామీర్ పేట్, సెప్టెంబర్ 27,(ప్రజాజ్యోతి)

స్వాతంత్ర సమరయోధులు తెలంగాణ సాధనకు అహర్నిశలు కష్టపడ్డా కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహాన్ని సెక్రటేరియట్ ఏర్పాటు చేయాలనీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు బొద్దుల వేంకటగిరి ప్రసాద్ (ఉద్దెమర్రి) డిమాండ్ చేశారు. శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ 109 జయంతి సందర్భంగా దమ్మాయిగూడ పద్మశాలి టౌన్ షిప్ వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పులమాలవేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బొద్దుల వెంకటగిరి ప్రసాద్ (ఉద్దెమర్రి) మాట్లాడుతూ..తెలంగాణ తొలి దశ ఉద్యమంలో తన మంత్రి పదవిని సైతం త్యాగం చేసిన త్యాగధనుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. స్వాతంత్ర్యోద్యమంలో, నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నాడని గుర్తు చేశారు.తొలి మలి దశ తెలంగాణ రాష్ట్ర పోరాటంలో కొండా లక్ష్మణ్ బాపూజీ ముఖ్యపాత్ర పోషించారని అన్నారు. ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్, మంత్రిగా వివిధ హోదాలలో బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమానికి పరితపించారని గుర్తు చేశారు. ఆయన జీవితం యువతకు ఆదర్శమని, ఆయన పోరాటాన్ని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి వంశీలు,కార్యదర్శి కటకం శ్రీనివాస్,జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీమతి బొమ్మ ప్రవళిక, ముఖ్య సలహాదారులు బొమ్మ అమరేందర్,శ్రీ భావనా ఋషి, కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ డైరెక్టర్లు గుర్రం వీరేష్, కర్నాటి నాగభూషణం, గజం మల్లేశ్వరీలు, కోశాధికారి అవ్వారు రామకృష్ణ, కాప్రా పద్మశాలి సంఘం అధ్యక్షులు బింగి సత్యనారాయణ,వసుధ, కోట యాదగిరి, శేఖర్, అరుణ్, మధుసూదన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి పదిమంది అరెస్టు

యాచారం, సెప్టెంబరు 27 (ప్రజాజ్యోతి):

పేకాట ఆడుతున్న వారిపై పోలీసులు దాడులు నిర్వహించి వారిని అరెస్టు చేశారు. శుక్రవారం సీఐ శంకర్ కుమార్ తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని చింతపట్లలో పది మంది పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి వారిని అరెస్టు చేశారని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో 10 మంది ఉన్నారని పేర్కొన్నారు. కాగా వారి వద్ద నుంచి రూ. 23,410 లు, 8 సెల్ ఫోన్లు సీజ్ చేసి వాటిని స్వాధీనం చేసుకున్నామని సీఐ పేర్కొన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాడిస్ట్ ఇతరులు ఏడిస్తే నవ్వు కుంటారు



-మేడ్చెల్ మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్

ఉప్పల్ 27 ( ప్రజాజ్యోతి ప్రతినిధి)

అబద్ధాలు చెప్తేనే ప్రజలు నమ్ముతారు అనే కల్చర్ ఉన్న వ్యక్తి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డీ ఈ విషయం ఆయనే స్వయంగా అమెరికాలో చెప్పారు. అందుకే ఆయన హైడ్రా గురించి చెప్పిన మాటలు నమ్మలేకపోయానేను అనుకుందే నిజం అయ్యింది పెద్దల పేరుచెప్పి పేదల ఇళ్లు కూలగొడుతున్నారని మేడ్చెల్ మల్కాజ్ గిరి పార్లమెంట్ సబ్యులు బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు కొత్తపేట లో హైడ్రా బాధితులకు అండగా ధర్నాలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూకూకట్పల్లి నల్లచెరువులో లీజుకు తీసుకుని పెట్టుకున్న కాటరింగ్, ఫ్లెక్సీ ప్రింట్ షాపులను కూలగొట్టారు. అందులో ఉన్న మిషన్లు, సామాన్లు బయటపెట్టుకుంటం అని కాళ్ళమీద పడ్డా వినకుండా బూటు కాళ్లతో తన్ని పక్కన పడవేయడమే కాదు మిషన్లను డోజర్లతో తొక్కించి నాశనం చేసి శత్రువుల్లా వ్యవహరించారు.మూసీ ప్రక్షాళన అంటే సంతోషపడ్డా కానీ, ఏం చేస్తారు మీ ప్రణాళిక ఏంటి అంటే అధికారులదగ్గర సమాధానం లేదు. మూసీ చుట్టూ ఉన్న పట్టా భూముల్లో ఎన్నో ఏళ్ళ కింద లే-అవుట్ లో కొనుక్కున్న భూములు, కట్టుకున్న ఇల్లు. ఇప్పుడు వచ్చి ఎఫ్టీఎల్ కింద ఉన్నాయని చైతన్యపురిలో నోటీసులు ఇచ్చారు. ఆదమరిస్తే ఇళ్లు కూలగొట్టి మా శవాల మీద పేలాలు ఏరుకుంటారు. రేవంత్ షాడిస్ట్ ముఖ్యమంత్రి. ఇతరులు ఏడిస్తే నవ్వుకొనే వారు ఉంటారు అలాంటి మనస్తత్వం ఉన్నట్టు ఉంది ఆయనకి. రేవంత్ రెడ్డి రజాకారూలకు వారసునిలా ఉన్నాడు. జనప్రియ అపార్ట్మెంట్ ముప్పైళ్లకింద కట్టుకున్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తాం తీసుకోండి, లేకపోతే అది కూడా దక్కదు అని బెదిరిస్తున్నారు. ఇక్కడ ఉన్న ఇల్లు పోగొట్టుకొని ఊరుబయటికి పోయి ఉంటే వారికి ఉపాధి ఎలా అని అడుగుతున్న. అధికారులారా ఈ వేదిక నుండి హెచ్చరిస్తున్నాబాస్ ల మాటలు విని పనిచేసిన ఐఏఎస్ లు, ఐపీఎస్ లు జైలుకు పోయారు. మీరు కూడా జైలుకు పోతారు జాగ్రత్త. పిలిస్తే పలికే బిడ్డలా ఉంటా అని చెప్పిన మీకు కష్టం ఉంది అనగానే మీ దగ్గరికి వచ్చిన మీకు అండగా ఉంటా. మీ డ్రామాలు ఆపి మూసీ ఏం చేయాలి అనుకుంటున్నావు, ప్రజలను ఏం చేయాలి అనుకుంటున్నావు చెప్పి చేయండి. మీ ఇష్టం వచ్చినట్టు చేస్తే ఊరుకోం. అనేక హామీలు ఇచ్చి





రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చారు. బ్రోకర్ మాటలు, అబద్ధపు మాటలు చెప్పారు. క్రాప్ లోన్ తీసుకోకపోతే వెంటనే తీసుకోండి, సీఎం అవ్వగానే రుణమాఫీ చేస్తా అన్నారు. ఒక్క హామీకూడ నెరవేర్చలేదు. రెక్కల కష్టం నమ్ముకుని బ్రతుకుతున్న వారి జీవితాలను ఛిద్రం చేయవద్దు. దవాఖానలో మందులు లేవు, పని చేసిన వారికి బిల్లులు లేవు, జీతాలకు డబ్బులు లేవు కానీ లక్ష 50 వేల కోట్లు పెట్టి మూసీ ప్రక్షాళన చేస్తా అంటే ఎలా నమ్మాలి. కమీషన్ల కోసమే ఇదంతా తప్ప చిత్తశుద్ధి లేదు. మూసీ ప్రక్షాళన పేరుతో పేదోళ్ల భూములు లాక్కొని పెద్దోళ్ళకి ఇచ్చి మాల్స్ కట్టి రంగుల ప్రపంచం చూపించే ప్రయత్నం చేస్తున్నారు. మీరు అనాథలు కారు. బీజేపీ అంతా అండగా ఉంటారు. మూసీకి అటుపక్క కిషన్ రెడ్డి ఇటుపక్క నేను ఉన్న, రఘునందన్ రావు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి నలుగురు ఎంపీలున్నాం. ఎనిమిది మంది ఎమ్మెల్యేలు మీకు అండగా ఉంటారు. కాసేపు కూర్చొని, ఫోటోలకు ఫోజులు ఇచ్చి పోవడానికి రాలేదు. పేదల కన్నీళ్లకు పరిష్కారం చెప్పడానికి వచ్చాను. 25 ఏళ్లుగా చాలా మంది సీఎంలను చూసాను, చాలా ప్రభుత్వాలతో కొట్లాడాను. నా బ్రతుకంతా కొట్లాడడమే. ధర్మంకోసం, న్యాయంకోసం కొట్లాడుతూనే ఉంటా. పేదల న్యాయం కోసం మీకు అండగా ఉంటా. మీ ప్రభుత్వం ఉండేది ఇంకో రెండేళ్లే.మన ఓటు కోసం మళ్లీ వస్తారు. వదిలిపెడతామా. బొందపెడతాం. మీకు బీజేపీ సంపూర్ణంగా అండగా ఉంటుంది.

# ఉద్యోగ భద్రత కల్పించాలి

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :

ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం కోదండరాం సన్మాన సభ సిద్దిపేట జిల్లా కేంద్రం టీఎన్జీవో భవన్లో నిర్వహించారు ఈ సందర్భంగా ఔట్సోర్సింగ్ స్టేట్ జేఏసి RWS(మిషన్ భగీరథ) సిద్దిపేట, భూ సేకరణ రెవెన్యూ ఉద్యోగులు SC, ST, BC, ICDS డిపార్ట్మెంట్స్ కి సంబంధించిన ఉద్యోగులు పెండింగ్లో ఉన్న జీతాలు మరియు ఉద్యోగ భద్రత గురించి కోదండరాం ని కలిసి వారికి విజ్ఞప్తి చేశారు ఉద్యోగులు . ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఔట్ సోర్సింగ్ ప్రెసిడెంట్ పొన్నమల్ల యాదగిరి, స్టేట్ జేఏసీ చైర్మన్ పుల్లగూర్ల రాజిరెడ్డి సాది మహమ్మద్ వసియోద్దిన్ రాజు ,బాలరాజు ,తిరుపతి ,రాజమల్లు, బిక్షపతి రవికుమార్ శ్రీనివాస్ చారి ,జగన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# 30న పిసి జ్యువెలర్స్ లిమిటెడ్ బోర్డు సమావేశం

**జూబ్లీహిల్స్, సెప్టెంబర్27(ప్రజాజ్యోతి) :**

పిసి జ్యువెలర్ లిమిటెడ్ భారతదేశంలో అగ్రగామిగా వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆభరణాల రిటైల్ రంగంలో ఒకటిగా నిలిచిన సంస్థ బోర్డు సభ్యులు సెప్టెంబర్ 30న సమావేశం కానున్నారని ప్రతినిధులు పేర్కొన్నారు. శుక్రవారం వారు హైదరాబాద్ లో మాట్లాడుతూ.. ప్రస్తుత ఈక్విటీ షేర్ల విభజన, డైరెక్టర్ల బోర్డు ద్వారా నిర్ణయించబడుతుందని, కంపెనీ మెమోరాండం ఆఫ్ అసోసియేషన్‌లో మార్పు ఉంటుందని తెలిపారు. కంపెనీ సమర్పించిన వన్ టైమ్ సెటిల్మెంట్ (ఓటిఎస్) ప్రతిపాదనకు కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ తన ఆమోదాన్ని తెలియజేసినట్లు కంపెనీ ప్రకటించిందని, కంపెనీ బకాయిలు చెల్లించడానికి ఓటిఎస్ ని ఎంచుకుందని, ఆమోదించబడిన ఓటిఎస్ నిబంధనలు ,షరతులు సెటిల్మెంట్ కింద చెల్లించవలసిన నగదు ఈక్విటీ భాగాలు, సెక్యూరిటీల విడుదల,తనఖా పెట్టిన ఆస్తులు మొదలైనవి ఉంటాయని పేర్కొన్నారు. ఆదాయపు పన్ను శాఖ నుండి రూ. 67.54 కోట్ల వాపసు సెప్టెంబర్ 06న తన ఖాతాలో జమ చేయబడిందని కంపెనీ నివేదించినట్లు పేర్కొన్నారు. రూ.2705 ?కోట్ల వరకు నిధుల సమీకరణకు బోర్డు ఆమోదం తెలిపిందని గతంలో కంపెనీ ప్రకటించిందన్నారు.

# దామగుండం అడవి పరిరక్షణ జేఏసి చైర్మన్ గా దేవినోని గుడా వెంకటన్న

**– ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో నూతనంగా జేఏసి ఏర్పాటు**



**పరిగి, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):**

వికారాబాద్ జిల్లా పూడూరు మండలం, దామగుండం రామలింగేశ్వర ఆలయం దగ్గర వివిధ ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో నూతనంగా వికారాబాద్ జిల్లా దామగుండం అడవి పరిరక్షణ జేఏసి చైర్మన్ గా దేవినోని గుడా వెంకటన్న ను శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా విజయ్ ఆర్య క్షత్రియ, మాజీ ఎంపీపీ మల్లేశం, సునంద బుగ్గన యాదవ్, విజయలక్ష్మి పండిట్ ను, అదేవిధంగా కోఆర్డినేటర్లుగా మంచన్ పల్లి సత్తయ్య, మాజీ సర్పంచు లక్ష్మయ్య, రామన్న మాదిగ, ఎరన్ పల్లి శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, వెంకట్ రెడ్డి, బుచ్చన్న, పీర్ మహ్మద్, గీతా మహేందర్, డాక్టర్ వెంకటేశ్వర్లు, కేశవులు, మంచాన్ పల్లి ఆనంద్, మల్లేష్, జంగయ్య పూడూరు, సుభాష్, యాదగిరి, రవి నాయక్, శ్రీనివాస్, సత్యంను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

# ఉప్పల చారిట్రబుల్ ట్రస్ట్ వారిచే ఉచిత వైద్య శిబిరం





**-ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సేవలు ఎప్పటికీ నిరంతరం పేద ప్రజలు బాగుండాలని**

**(ప్రజా జ్యోతి సెప్టెంబర్27/ తలకొండపల్లి)**

వర్షకాలం సీజనల్ వ్యాధులు గ్రామాలలో వ్యాపిస్తున్నాయి అని గ్రహించి ప్రజలందరూ బాగుండాలని రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం పడకల్‌లి గ్రామంలో శుక్రవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి శ్రీ ఉప్పల వెంకటేష్ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.డాక్టర్ అఖిల్ డాక్టర్ అనిల్‌లి కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో 351 మందికి డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ బిపి షుగర్ జలుబు దగ్గు వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల బారిన వారికి మందులు అందజేసీ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కుమ్మరి శంకర్, గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీశైలం, ఓరుగంటి వెంకటరెడ్డి, జోతయ్య, చవిటి విజయ్ కుమార్, జైహింద్, మాజీ ఉప సర్పంచ్ నరసింహ, మాజీ ఉపసర్పంచ్ శ్రీశైలం, శంకర్, జంగయ్య, శంకర్ నాయక్, రమేష్, పాండు, రమేష్, శ్రీనివాస్ రెడ్డి, వడ్డే దాసు, కృష్ణయ్య, శ్రీనివాస్ గౌడ్, బండగల చందు, సైదులు, సుమన్, ఐలేష్, జంగయ్య, లింగం, సత్యనారాయణ గౌడ్, బురమోని శ్రీశైలం, బత్తుల మల్లేష్, పర్వతాలు, నారాయణ, డాక్టర్ రాములు, తిరుపతయ్య, బురమోని కుమార్ తదితరులు

# యువత వ్యాపారంలో రాణించాలి -మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



**పరిగి, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):**

పరిగి పట్టణంలోని బహార్ పేట్ లో శుక్రవారం రెయిన్ బో కిడ్స్ కలెక్షన్ ను పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ యజమానికి అభినందనలు తెలుపుతూ యువకులు వినూత్న పద్ధతి అవలంబించి ప్రస్తుతం మార్కెట్ ను బట్టి వ్యాపారంలో రాణించాలని కోరారు. అదేవిధంగా మీర్ మహమ్మద్ అలీ షాప్ యజమాన్యంకు శుభాకాంక్షలు తెలుపుతూ పరిగి పట్టణంలో ఇటువంటి వ్యాపారాలు ప్రారంభించడం, వారితోపాటు ఇతరులకు ఉపాధి అవకాశం కల్పించడం మంచి విషయమని అన్నారు. ఈ ప్రారంభోత్సవంలో పరిగి సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, కౌన్సిలర్ మీర్ తాహిర్ అలి తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ మాడ్యూల్స్ సరఫరా కి ఆర్డర్ దక్కించుకున్న అపోలో మైక్రో సిస్టమ్స్

**ఘట్కేసర్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి) :**

హైదరాబాద్‌కు చెందిన అపోలో మైక్రో సిస్టమ్స్, ప్రధానంగా డిఫెన్స్, ఏరోస్పేస్ రంగాలను అందిస్తుంది. ప్రచండ్ ఉత్పత్తికి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని బదిలీ చేయడానికి డిఆర్డిఓ ఆధ్వర్యంలోని ఆర్మమెంట్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ షార్ట్‌లిస్ట్ చేసినట్లు ప్రకటించింది. ప్రచండ్ మ్యూనిషన్ హార్డ్‌వేర్ ఉత్పత్తికి సంబంధించిన ట్రాన్స్‌ఫర్ ఆఫ్ టెక్నాలజీ(టిఓటి) కోసం ఆర్మమెంట్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ (ఏఆర్డిఎ), డీఆర్డీఓ ద్వారా కంపెనీ షార్ట్‌లిస్ట్ చేయబడిందని అని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రచండ్ అనేది పూర్తి వెడల్పు దాడి సామర్థ్యంతో కూడిన యాంటీ ట్యాంక్ మందుగుండు సామగ్రి. సాంకేతికత బదిలీ ద్వారా భారత సాయుధ బలగాలకు ప్రచండ్ మ్యూనిషన్ హార్డ్‌వేర్‌ను తయారు చేయడానికి మరియు సరఫరా చేయడానికి కంపెనీని అనుమతిస్తుంది. ఉత్పత్తికి భారీ మార్కెట్ సంభావ్యతను ఆశిస్తున్నట్లు, కంపెనీ పెద్ద




పరిమాణంలో ఉత్పత్తిని చేపట్టడానికి సిద్ధంగా ఉందని అపోలో మైక్రో సిస్టమ్స్ తెలిపింది. ఇది కాకుండా, రిలయబుల్ టెక్నోసిస్టమ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నుండి రూ.5.72 కోట్ల విలువైన ఎలక్ట్రానిక్ మాడ్యూల్స్ సరఫరా కోసం ఆర్డర్ పొందినట్లు కంపెనీ తెలిపింది.